మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
07-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 187
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, సోమవారం, తిథి : సప్తమి ఉ.05.20 వరకు, నక్షత్రం: అశ్విని, తె :01.43 వరకు, వర్జ్యం: ఉ.10.58-12.35 వరకు, దుర్ముహూర్తం: మ.03.19-04.10 వరకు, రాహుకాలం: ఉ.07.36-09.11 వరకు

రైల్వే స్టేషన్లకు కొత్త హంగులు

ఎయిర్‌పోర్టులను తలదన్నేలా రైల్వేస్టేషన్లు..

ఏపీలో 18, తెలంగాణలో 21..

శంకుస్థాపన చేసిన ప్రధాని

ప్రపంచ దేశాల దృష్టి మొత్తం భారతదేశం వైపే

ప్రపంచస్థాయిలో భారత ప్రతిష్ట పెరిగింది

ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని పలు రైల్వేస్టేషన్ల పునర్నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు ప్రధాని నరేంద్ర మోదీ. మొత్తం 508 రేల్వే స్టేషన్లను రూ.24,470కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్లు తెలిపారు ప్రధాని. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా పునర్నిర్మించనున్న 1309 రైల్వేస్టేషన్ల పనులకు ఆదివారం ప్రధానమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేయగా ..మిగతా 2లో

డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ మహమ్మారి ఒప్పందం

హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) కోవిడ్ 19 మహమ్మారి ఎదుర్కున్న తీరులో విఫలమైన నేపథ్యంలో రాబోయే మహమ్మారి పట్ల మరింత సమర్థవంతంగా ఎదుర్కోవాలని భావిస్తూ, తనకు అధికారాలు కావాలని కోరుతోంది.

ప్రపంచ దేశాలను నిర్దేశించడానికి తనకు అధికారాలు పెంచడానికి అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనలు (ఐహెచ్ఆర్), ప్రపంచ మహమ్మారి ఒప్పందం హెచ్ఈఆర్పీ గురించి తన సభ్య దేశాలతో చర్చల ప్రక్రియను ప్రారంభించింది. ఈ మూడు దారుల ద్వారా తన అధికారాలరను ..మిగతా 2లో

మూగబోయిన ఉద్యమగళం

ప్రజాగాయకుడు గద్దర్ కన్నుమూత

ప్రజాయుద్ధనౌక ఆగిపోయింది

పాటలతో ప్రజాగాయకుడిగా గుర్తింపు పొందిన గద్దర్

ప్రజాయుద్ధనౌకగా పేరు తెచ్చుకున్న గాయకుడు

నేడు అల్వాల్‌లో గద్దర్ అంత్యక్రియలు

ప్రజా పాట ఆగిపోయింది.. ప్రజా 'యుద్ధనౌక' అలసిపోయింది. ఇక సెలవు అంటూ దిగికేగింది. తెలంగాణ రాష్ట్రం సాధనలో కీలక పాత్ర పోషించిన గద్దర్ ఇక లేరు. ఆదివారం ఆయన తుదిశ్వాస విడిచారు. అపోలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. గుండె సంబంధిత అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చేరిన గద్దర్.. గత నెల 31 తేదీన ప్రజలకు ఒక లేఖ రాశారు. తాను త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలోకి వస్తానంటూ ఆ లేఖలో పేర్కొన్నారు. కానీ తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. ఇప్పుడు అదే ప్రజల్ని తీవ్రంగా బాధిస్తోంది. తిరిగి వస్తావని మాట ఇచ్చావు కదా.. గద్దర్ అన్నా.. మరి ఇదేంటి అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.

సాయుధ పోరాటంలో.. అసమాన్య కవి గద్దర్

పూర్తి వివరాలు 2, 10వ పేజీలలో..

నా పేరు విఠల్.. గద్దర్ నా పాట పేరు.. ఉద్యమ నేత చివరి లేఖ ఇదే..

మహాబోధి పాఠశాలలోనే ప్రజాగాయకుడు గద్దర్ అంత్యక్రియలు

ప్రజాగాయకుడు గద్దర్ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఎల్బీ స్టేడియానికి తరలించారు. పలువురు రాజకీయ నాయకులు, ఉద్యమ సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు, కళాకారులు.. గద్దర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సోమవారం ఉదయం వరకు ఆయన భౌతికకాయాన్ని ఎల్బీస్టేడియంలోనే ప్రజల సందర్శనార్థం ఉంచనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. పేద విద్యార్థుల కోసం సికింద్రాబాద్ అల్వాల్లో మహాబోధి పాఠశాలను నెలకొల్పారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద విద్యార్థులకు విద్యనందించాలనే లక్ష్యంతో ఆయన ఈ పాఠశాలను ఏర్పాటు చేశారని సిబ్బంది తెలిపారు. గద్దర్ మరణ వార్త విని మహాబోధి సిబ్బంది భావోద్వేగానికి గురయ్యారు. గద్దర్‌కు అత్యంత ఇష్టమైన మహాబోధి పాఠశాల ప్రాంగణంలో అంత్యక్రియలు నిర్వహించాలని గద్దర్ కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఈమేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటికి సంబంధించిన ఏర్పాట్లను మేడ్చల్ డీసీపీ శబరీష్ పరిశీలించారు.



చల్లారని ఉద్రిక్తతలు..

బలగాలను పెంచిన కేంద్రం

మనిపూర్ సర్కార్‌కు జలక్

బీరేన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న పార్టీ

2



సముద్రంలో పడవలు బోల్తా..

30 మంది ఆచూకీ గల్లంతు

2

పాకిస్తాన్‌లో ఘోర రైలు ప్రమాదం..

22 మంది మృతి.. 100 మందికి పైగా తీవ్రంగా గాయాలు

2

మంచిమాట

లోకంలో అన్నిటికన్నా సులువైన పని నమ్మకాన్ని కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని నమ్మకాన్ని కాపాడుకోవడం

శుభోదయం

వీడిన సందిగ్ధత..

ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్

రైట్.. రైట్‌కు.. తొలగిన అడ్డంకులు

హైదరాబాద్, ఆగస్టు 6 (మనం న్యూస్): టీఎస్ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే బిల్లుపై ఎట్టకేలకు సందిగ్ధత వీడింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమ్మతించారు. దీంతో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టేందుకు మార్గం సుగమమైంది. బిల్లుపై తొలుత గవర్నర్ పలు సందేహాలు లేవనెత్తారు. దీంతో సభలో ప్రవేశపెట్టడంపై ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో రవాణాశాఖ అధికారులతో రాజ్‌భవన్‌లో తమిళిసై సమావేశమయ్యారు. లేవనెత్తిన సందేహాలపై రవాణా ఖ, ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆదివారం గవర్నర్‌కు వివరణ ఇచ్చారు. వారితో సమావేశం అనంతరం బిల్లుకు తమిళిసై ఓకే చెప్పారు. దీంతో పాటు ప్రభుత్వానికి గవర్నర్ 10అంశాలను సిఫార్సు చేశారు.

ఆర్టీసీ ఉద్యోగుల విలీనం బిల్లుకు శాసనసభ ఆమోదం 2

మళ్లీ అధికారం మాదే..

దేశం ఆశ్చర్యపోయేలా ఉద్యోగులకు పేస్కేలు ఇస్తాం

తెలంగాణకు రూపాయి ఇవ్వని కేంద్రం.. అవార్డులు మాత్రం ఇచ్చింది

తెలంగాణ ఏర్పాటుకు ముందే మిషన్ భగీరథ పేరు..

బండి పోతే బండి.. గుండు పోతే గుండు ఇస్తామన్న వ్యక్తి జాడ లేదు.. : సీఎం కేసీఆర్

ఎన్నికల్లో ఎవరికి పిండం పెట్టాలో ప్రజలే నిర్ణయిస్తారు

కేసీఆర్ సీరియస్ కామెంట్స్

హైదరాబాద్, ఆగస్టు 6 (మనం న్యూస్): తెలంగాణలో మళ్లీ అధికారం తమదేనని, ప్రస్తుతం కంటే మరో 7, 8 సీట్లు ఎక్కువగానే వస్తాయని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాలలో ఆదివారం రాష్ట్ర ఆవిర్భావం- సాధించిన ప్రగతిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానం గురించి వివరించారు. సాగు నీరు, తాగు నీరు, వ్యవసాయం సహా వివిధ అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. నెల రోజుల్లో రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించారు. నియామక పరీక్షలు దశల వారీగా నిర్వహిస్తామని, గ్రూప్-2, ఇతర పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎస్‌కు సూచించామని వెల్లడించారు. 'మజ్లిస్ పార్టీ మాకు ఎప్పుడైనా మిత్ర పక్షమే. భవిష్యత్లోనూ మజ్లిస్‌ను కలుపుకొని పోతాం. బ్రాహ్మణులకైనా, మైనార్టీలకైనా బహిరంగంగానే మంచి చేస్తాం. అలవికాని హామీలను మేం ఎప్పుడూ ఇవ్వము. భారాస ఎప్పుడూ ..మిగతా 2లో

చేనేత రంగానికి కేంద్రం చేయూత

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 6 (మనం న్యూస్): చేనేత వృత్తిని కాపాడుకోవడానికి కార్మికులకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ..మిగతా 2లో

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారింది

ప్రభుత్వం కేవలం 198 రోజులు మాత్రమే సభను నిర్వహించింది

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఆగస్టు 6 (మనం న్యూస్): అతి తక్కువ రోజులు మాత్రమే తెలంగాణ అసెంబ్లీ నడిచిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. ఒక రోజు సంతాప తీర్మానం, మూడు రోజులు చర్చ జరిగిందని తెలిపారు. శాసనసభ వాయిదా పడిన తర్వాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. 'అసెంబ్లీలో చర్చ ఏకపక్షంగా జరిగింది. ప్రతిపక్షాలను మాట్లాడనివ్వకుండా గొంతు నొక్కారు. దేశంలోనే అతి తక్కువ రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగిన రాష్ట్రం తెలంగాణే. అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేదు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యేలను తిట్టడమే భారాసకు సరిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారిపోయింది. చట్టసభలను భారాస కార్యాలయాలుగా మార్చారు' అని మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 198 రోజులు ..మిగతా 2లో

తెలంగాణలో 914 కోట్లతో 21 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి

కరీంనగర్ రైల్వే స్టేషన్‌కు 26 కోట్ల 60 లక్షలు మంజూరు

25వేల కోట్లతో దేశంలోని 508 రైల్వే స్టేషన్లలో ఆధునీకరణ అమృత్ భారత్ స్టేషన్ పథకం

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 6 (మనం న్యూస్): దేశంలో ఎక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన ఆపథకం మొదలుకొని పూర్తయ్యే వరకు పూర్తి నిధులను మంజూరు చేసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. 25వేల కోట్లతో దేశంలోని 508 రైల్వే స్టేషన్లలో ఆధునీకరణ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధి కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా భారత ప్రధాని నరేంద్రమోది ప్రారంభించగా కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్లలో 25వేల కోట్లతో అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయడం జరగనుందని, తెలంగాణలోని 39 రైల్వే స్టేషన్లకు గాను మొదటి విడతలో 914 కోట్లతో 21 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైల్వే స్టేషన్లలో అత్యధూనాతనమైన వసతులు, వెయిటింగ్ హాల్స్ ..మిగతా 2లో

చల్లారని ఉద్రిక్తతలు..

ఇంఫాల్, ఆగస్టు 6 : మణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. అదనంగా 10 కంపెనీల బలగాలను ఆగమేఘాల మీద రాష్ట్రానికి పంపింది. ఆదివారం వేకువజామునాటికే వాళ్లంతా మణిపుర్ చేరుకున్నారు. అక్కడి నుంచి స్థానిక అధికారుల సూచన మేరకు వివిధ జిల్లాలకు వెళ్లారు. కేంద్రం పంపించిన బలగాల్లో సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్బీ దళాలకు చెందిన వారున్నారు. శనివారం బిష్ణుపుర్ జిల్లాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే అవకాశాలుండటంతో కేంద్రం అదనపు బలగాలను రంగంలోకి దించింది.

అక్కడి హింసాత్మక పరిస్థితులు పెచ్చుమీరుతుండటంతో కేంద్ర రక్షణశాఖ, హోంశాఖ దాదాపు 40 వేల మంది ఆర్మీ, పారామిలటరీ దళాలతోపాటు కేంద్ర సాయుధ పోలీసు బలగాలను (సీఏపీఎఫ్) రాష్ట్రంలో మోహరించింది. దీంతో అక్కడక్కడా ఘర్షణలు తలెత్తినా.. హింస చోటు చేసుకోవడం తగ్గింది. తాజాగా ముగ్గురు మైతేయ్ వర్గానికి చెందిన వారిని కాల్చి చంపడంతో కేంద్రం మరోసారి భద్రతను కట్టుదిట్టం చేసింది. మరోవైపు కొన్ని మహిళా సంస్థలు భద్రతా బలగాల కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని సీఏపీఎఫ్ పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర బలగాలను అడ్డుకునేందుకు తరచూ రోడ్లు బ్లాక్ చేస్తున్నారని, అందువల్ల విధినిర్వహణ కష్టమవుతోందని తెలిపింది.

బీరేన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న పార్టీ

మూడు నెలలుగా మణిపుర్ రాష్ట్రం రావణ కాష్ఠంలా రగులుతోంది. రెండు జాతుల మధ్య చెలరేగిన ఘర్షణలు రోజుల తరబడి కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు 'కుకీ పీపుల్స్ అలయన్స్' (కేపీఏ) ప్రకటించింది.

సముద్రంలో పడవలు బోల్తా..

రోమ్, ఆగస్టు 6 : ఇటలీ సముద్ర తీరంలో విషాదం చోటు చేసుకుంది. మధ్యధరా సముద్రంలో వలసదారులతో ప్రయాణిస్తున్న రెండు పడవలు లాంపేడుసా ద్వీపానికి దగ్గరలో బోల్తా పడ్డాయి. ఈ ఘటనలో 30 మంది వలసదారులు గల్లంతయ్యారు. 57 మందిని ఇటాలియన్ కోస్ట్‌కార్డ్ సిబ్బంది రక్షించారు. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలు లభించినట్లు కోస్ట్‌కార్డ్ తెలిపారు. ట్యునీషియాలోని స్ఫాక్స్ నుంచి యూరప్‌కు ఈ పడవలు బయలుదేరినట్లు వెల్లడించారు. ఒక పడవలో 48 మంది, మరో పడవలో 42 మంది వలసదారులు ప్రయాణిస్తున్నారు. లాంపేడుసా ద్వీపానికి 23 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఇటాలియన్ అధికారులు విచారణకు ఆదేశించారు. 'ఈ సమయంలో సముద్రంలో పరిస్థితి అల్లకల్లోలంగా ఉంటుంది. వలసదారులను పడవల్లో పంపిన వారికి ఈ విషయం తెలిసే ఉంటుంది. ఈ పరిస్థితుల్లో వారిని సముద్రం గుండా పంపడం అంటే.. వారిని హత్య చేయడంతో సమానం. ఈ చర్యకు పాల్పడినవారు కచ్చితంగా శిక్షార్హులు'అని అగ్రిజెంటో పోలీసు అధికారి ఇమ్మాన్యుయేల్ రిసిఫారి తెలిపారు. మరో ఘటనలో.. 20 మందితో కూడిన మరో పడవ గత శుక్రవారం నుంచి లాంపేడుసా ప్రాంతంలో రాళ్లను ఢీకొట్టడంతో కొండ ప్రాంతంలో ఇరుక్కుపోయిందని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. పడవలో ఉన్నవారిని రక్షించేందుకు కోస్ట్‌గార్డు సిబ్బంది సముద్ర మార్గంతోపాటు, హెలికాప్టర్ ద్వారా చేసిన ప్రయత్నాలు ఫలించలేదని వెల్లడించాయి. ప్రస్తుతం పడవలోని 20 మంది ఆ ప్రాంతంలో చిక్కుకుపోయారని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి.

రైల్వే స్టేషన్లకు కొత్త హంగులు

(మొదటిపేజీ తరువాయి)

మొదట విడతలో 508 రైల్వే స్టేషన్ల పనులు మొదలుకానున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం రూ.24,470 కోట్లను కేటాయించినట్లు తెలిపారు ప్రధాన మంత్రి. మొదటి విడతలో ఏపీలోని 18 రైల్వే స్టేషన్లను తెలంగాణలోని 39 స్టేషన్లకు గాను మొదట 21 రైల్వే స్టేషన్లను ఆధునీకరించనున్నారు. ఏపీలోని రైల్వే స్టేషన్లకు రూ.453 కోట్లు తెలంగాణలోని రైల్వే స్టేషన్లకు రూ.893 కోట్ల నిధులతో రైల్వే స్టేషన్లకు కొత్త హంగులు అద్దనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టుల తరహాలో ప్లాజా మోడల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పునర్నిర్మించనున్నారు. వచ్చే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైల్వే స్టేషన్లను పునరుద్ధరించనున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో..

ఏపీలో కాకినాడ టౌన్ జంక్షన్, తుని, పిడుగురాళ్ల, రేపల్లె, తెనాలి, కర్నూలు సిటీ, దొనకొండ, ఒంగోలు, సింగరాయకొండ, పలాస, అనకాపల్లి, దువ్వాడ, విజయనగరం జంక్షన్, భీమవరం టౌన్, ఏలూరు, నరసపూర్, నిడదవోలు జంక్షన్, తాడేపల్లిగూడెం స్టేషన్లు.. తెలంగాణలో ఆదిలాబాద్, హనుమకొండ కాజీపేట జంక్షన్, హఫీజ్ పేట, హప్పుగూడ, హైదరాబాద్, మలక్ పేట, జనగాం, కరీంనగర్, ఖమ్మం, మధిర, భద్రాచలం రోడ్, మహబూబాబాద్ హైటెక్ సిటీ, మహబూబాబాద్, మహబూబ్ నగర్, కామారెడ్డి, నిజామాబాద్ జంక్షన్, జహీరాబాద్, పెద్దపల్లి రామగుండం, మల్కాజిగిరి జంక్షన్, వికారాబాద్ తాండూరు, యాదాద్రి స్టేషన్లను ఆధునీకరించనున్నారు.

ఏపీ, తెలంగాణ మినహాయించి రాష్ట్రాల వారీగా చూస్తే ఉత్తర ప్రదేశ్‌లో 55, బీహార్లో 49, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్లో 37, మధ్యప్రదేశ్‌లో 34, అస్సాంలో 32, ఒడిశాలో 25, పంజాబ్‌లో 22, గుజరాత్‌లో 21, జార్ఖండ్‌లో 20, తమిళనాడులో 18, హర్యానాలో 15, కర్ణాటకలో 13 రైల్వే స్టేషన్లను ఆధునీకరించనున్నారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ.. ఇప్పుడు ప్రపంచ దేశాల దృష్టి మొత్తం భారతదేశం వైపే ఉందన్నారు. ప్రపంచస్థాయిలో భారత ప్రతిష్ఠ పెరిగిందని, ప్రపంచం దృష్టిలో భారతదేశ స్థాయి కూడా పెరిగిందని అన్నారు. దీని వెనుక రెండు ప్రధాన కారణాలున్నాయి.. మొదటిది సుమారు 30 ఏళ్ల తర్వాత భారత్ దేశంలో ఒక ప్రభుత్వం పూర్తి స్థాయి మెజారిటీ సాధించడం కాగా రెండవది పూర్తి స్థాయి మెజారిటీ సాధించిన ప్రభుత్వం సవాళ్లను స్వీకరించి కీలక నిర్ణయాలు తీసుకుని నిర్విరామంగా పనిచేయడమేనని అన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారింది

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే సభను నిర్వహించిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో 500 రోజులు సభను నిర్వహించామని గుర్తుచేశారు. రాజ్యాంగ నిబంధనల మేరకు 6 నెలలు సమయం గడిచిపోతుందని అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారని ఆరోపించారు. భారాస ఎమ్మెల్యేలు సభను పక్కదారి పట్టించారన్నారు.

మూగబోయిన ఉద్యమగళం..

హైదరాబాద్, ఆగస్టు 6 (మనం న్యూస్): ప్రజా గాయకుడు గద్దర్ (74) ఇకలేరు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం (ఆగస్టు 6) కన్నుమూశారు. గుండెపోటుతో కొద్దిరోజుల కిందట అమీర్‌పేటలోని అపోలో స్పెక్ట్రా హాస్పిటల్లో చేరిన గద్దర్ అక్కడే చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన్ను పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఇంతలోనే ఆయన కన్నుమూయడం బాధాకరం. ప్రజా యుద్ధనౌకగా పేరొందిన గద్దర్.. పీపుల్స్ వార్, అనంతరం మావోయిస్టు, తెలంగాణ ఉద్యమాల్లో తన గళంతో కోట్ల మంది ప్రజలను ఉత్తేజపరిచారు. గద్దర్ 1949లో తూప్రాన్‌లో జన్మించారు. ఆయన అసలు పేరు గుమ్మడి విఠల్ రావ్. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ఉద్యమాలకు ఊపుతెచ్చారు. 1987లో కారంచేడు దళితుల హత్యలపై గద్దర్ అవిశ్రాంతంగా పోరాటం చేశారు. నకిలీ ఎన్‌కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే 1997 ఏప్రిల్ 6న గద్దర్‌పై హత్యాయత్నం జరిగింది. అమ్మ తెలంగాణమా, పొడుస్తున్న పొద్దుమీద పాటలతో ఉద్యమాలకు ఊపుతెచ్చిన గద్దర్. నీ పాదం మీద పుట్టుమచ్చనై పాటకు నంది అవార్డు అందుకున్నారు. అయితే, నంది అవార్డును తిరస్కరించారు.

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన వివిధ ఉద్యమ రీతుల్లో సాంస్కృతిక ఉద్యమం అత్యంత కీలకమైంది. రాజకీయ పార్టీలు ప్రజలను పోరాటం వైపు ఉసిగొలిపితే.. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో రగిలించిన ఘనత మాత్రం తెలంగాణ సాంస్కృతిక కళాకారులది. తొలి, మలి దశ అన్న తారతమ్యం లేకుండా ఆది నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహరహం పరితపించిన గాయకుడు, ప్రజాకవి గద్దర్. ఆయన పాత్ర రాష్ట్ర ఉద్యమంలో ప్రత్యేకమైంది.

గద్దర్ ప్రస్థానమిదీ..

గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో ఓ నిరుపేద దళిత కుంటుంబంలో 1949లో శేషయ్య, లచ్చమ్మ దంపతులకు జన్మించాడు. విద్యాభ్యాసం నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో, హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ విద్య పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచి పోరాట భావాలు కలిగిన గద్దర్ తెలంగాణ వెనుకబాటు తనాన్ని, వలస పాలకుల ఆధిపత్యంలో శిథిలమవుతున్న తెలంగాణ జీవన విధానాన్ని కళ్లారా చూస్తున్న గద్దర్ ప్రత్యేక రాష్ట్ర సాధనే సమస్యలన్నింటికి పరిష్కారమని భావిస్తూ వచ్చారు. 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు.

గద్దర్ పేరు వచ్చిందిలా...

గద్దర్ ఉద్యమ భావ వ్యాప్తికి బుర్రకథను ఎంచుకున్నారు. ఓ రోజు ఆయన ప్రదర్శనను చూసిన సినీ దర్శకుడు బి.నరసింగ రావు... భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శన ఇవ్వాలని కోరారు. దీనికి అంగీకరించిన గద్దర్ ఆ రోజు ప్రదర్శన ఇచ్చారు. ఆ తర్వాత నరసింగరావు ప్రోత్సాహంతో ప్రతీ ఆదివారం బుర్రకథ ప్రదర్శనలు ఇచ్చేవారు. 1971లో గద్దర్ అనే ఆల్బమ్ కోసం ఆయన ఆపర రిక్షా పేరుతో ఓ పాట రాశారు. ఆ తర్వాత ఆ పాట మంచి శ్రోతల ఆదరణ లభించడంతో విఠల్ రావు పేరు గద్దర్ గా స్థిరపడింది. ఆ తర్వాత కుటుంబ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటే సామాజిక అంశాలపై గద్దర్ బుర్రకథలు ప్రజర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవారు. బుర్రకథలతో పాటు పాటలు కూడా రాసి, సొంతంగా పాడేవారు. 1972లో ఏర్పాటైన జననాట్య మండలి అనే సంస్థ గ్రామాల్లో జరుగుతున్న అన్యాయాలను, ఆకృత్యాలను ఎదురించి... ప్రజలను... ప్రత్యేకించి దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరచేందుకు ఏర్పడింది.

బ్యాంకు ఉద్యోగం.. ఆ వెంటనే పెళ్లి..

1975లో గద్దర్‌కు కెనరా బ్యాంకులో క్లర్క్‌గా ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం రాగానే పెళ్లి చేసుకున్నారు. ఆయనకు భార్య పేరు విమల, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు సూర్యుడు, చంద్రుడు, వెన్నెల. చంద్రుడు 2003లో అనారోగ్యంతో మరణించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా వచ్చిన మాభూమి సినిమాలో గద్దర్ సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించారు. 'బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లే పోతవు కొడుకో నైజాము సర్కరోడా' అనే పాటను గద్దర్ స్వయంగా పాడి గజ్జె కట్టి ఆడారు. ఈ పాటకు గద్దర్‌కు మంచి గుర్తింపు వచ్చింది. సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలపై తన మదిలోనే నిత్యం సంఘర్షణ జరిపేవారు గద్దర్. 1984లో బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేసి 1985లో కారంచేడులో దళితులపై జరిగిన హత్యాకాండకు వ్యతిరేకంగా పోరాటం జరిపారు. జన నాట్య మండలిలో క్రియాశీల సభ్యునిగా చేరారు.

పాటలతోనే ప్రత్యేక గుర్తింపు..

'సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో.. లచ్చుమమ్మో.. నువు చినబోయి కూచున్న వెందుకమ్మో.. ఎందుకమ్మా.. చలికాలమొచ్చింది చాప చింపులు లేవు.. బొంత కుడుదామంటే బట్ట పేల్కలు లేవు' అని దళితుల దైన్యాన్ని కళ్లకు కట్టినట్టు వివరించారు గద్దర్. తన పాటలను తన బృందంతో కలిసి క్యాసెట్లు, సీడీలుగా తయారు చేసి విక్రయించేవారు. ఇవి వేలాదిగా అమ్ముడు పోయేవి. 1980 దశకంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా గద్దర్ పాటలే వినిపించేవంటే అతిశయోక్తి కాదు.

గద్దర్‌పై కాల్పులు.. శరీరంలోకి ఆరు బుల్లెట్లు..

1997 ఏప్రిల్ 6న గద్దర్ ఇంట్లో ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గద్దర్‌పై కాల్పులు జరిపారు. ఆయన శరీరంలోకి ఆరు బుల్లెట్లు దిగాయి. తూటాలన్నింటిని వైద్యులు ఆపరేషన్ చేసి తొలగించినా నడుము భాగంలో ఒక్క బుల్లెట్ మాత్రం అలాగే ఉంది. అది తొలగిస్తే ఆయన ప్రాణాలకే ప్రమాదమని డాక్టర్లు తేల్చి చెప్పారు. ఇప్పటికీ ఆయన ఒంట్లో ఆ బుల్లెట్ అలాగే ఉంది. పోలీసులే గద్దర్‌పై కాల్పులు జరిపారని కుంటుబ సభ్యులు అనుమానిస్తున్నారు.

అయితే ఇప్పటికీ ఆ కేసు కొలిక్కి రాలేదు. అయినా పోలీసుల బాధలు వర్ణిస్తూ 'పొట్టా కూటి కోసం కొడుకు పోసుళ్ల చేరినాడు... యాడా ఉన్నడో కొడుకు.. ఏమీ తిన్నడో...' అని పాడారు గద్దర్. తనపై జరిగిన హత్యా యత్నాన్ని వర్ణిస్తూ... ననుగన్న తల్లులారా తెలుగు తల్లి పల్లెలారా.. మీ పాటనై వస్తున్నానమ్మో... మీ పాదాలకు వందనాలమ్మో... ఎడమా చేతిన దిగిన తూట ఎత్తామంది ఎర్రా జెండా' అని వర్ణించారు.

ఒకే వేదికపై కేసీఆర్, గద్దర్..

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గద్దర్ అనేక వేదికలపై ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి వేదికలు పంచుకున్నారు. గద్దర్‌ను కేసీఆర్ ప్రజా యుద్ధనౌకగా కీర్తించేవారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గద్దర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో గద్దర్, కేసీఆర్ దూరం దూరంగానే ఉంటున్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ పేరుతో ఆయన సొంతంగా రాజకీయ పార్టీ పెట్టారు.

మళ్లీ అధికారం మాదే..

(మొదటిపేజీ తరువాయి)

లౌకికవాద పార్టీయే. అన్నీ ఉచితంగా ఇస్తున్నామని తెలంగాణను బీజేపీ విమర్శించింది. అదే బీజేపీ కర్ణాటక ఎన్నికల్లో ఎన్నో ఉచితాల హామీలు ప్రకటించింది. మా అమ్ముల పొదిలో కూడా చాలా అస్త్రాలు ఉన్నాయి. మేం అస్త్రాలు తీసినప్పుడు విపక్షాలు గాలిలో కొట్టుకుపోతాయి. సమయం వచ్చినప్పుడు మేం కూడా పింఛన్లు పెంచుతాం. ఇప్పుడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.4వేల పింఛను ఇవ్వట్లేదు. ఆర్థిక వనరులు సమకూరగానే మళ్లీ ఉద్యోగుల జీతాలు పెంచుతాం. దేశం ఆశ్చర్యపోయేలా ఉద్యోగులకు పేస్కేలు ఇస్తాం. అతి త్వరలోనే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటిస్తాం. ఉద్యోగస్తులు కూడా మా పిల్లలే. ప్రపంచమంతా ప్రభావం చూపేలా హైదరాబాద్ స్థిరాస్తి రంగం పెరుగుతోంది. హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి స్థిరాస్తి కంపెనీలు వస్తున్నాయి. తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.2.47 లక్షల కోట్లకు పెరిగాయి. రాబోయే రోజుల్లో ఎన్ని పథకాలనిధులు పెంచాలోఅన్నీ పెంచుతామనిసీఎం ప్రకటించారు.

బండి పోతే బండి.. గుండు పోతే గుండు ఇస్తామన్న వ్యక్తి జాడ లేదు

వరదల వల్ల నష్టపోయిన వారిని కాపాడుకుంటాం. హైదరాబాద్‌లో తీవ్ర నష్టం జరిగితే కేంద్రం ఒక్క రూపాయి ఇవ్వలేదు. వరదల్లో బండి పోతే బండి ఇస్తాం, గుండు పోతే గుండు ఇస్తాం అన్న వ్యక్తి జాడ లేదు. 7 లక్షల టన్నుల యూరి యా వాడే తెలంగాణ ఇవాళ 27లక్షల టన్నులు వాడుతోంది. మళ్లీ కాంగ్రెస్ వస్తే కరెంటు, రైతు బంధు పోతాయని ప్రజలు భయపడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తుంటే 420 కేసులు వేశారు. ధాన్యం దిగుమతిలో పంజాబ్ను తెలంగాణ అధిగమి స్తోంది. తొలినాళ్లలోనే 30-40లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాములు నిర్మించాం. తెలంగాణ గోదాముల్లో ప్రస్తుతం కోటి టన్నులు ధాన్యం ఉంది. వేలం ద్వారా విక్రయించాలని పౌరసరఫరాల శాఖ మంత్రిని ఆదేశించా. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టకపోతే ఎఫ్ఆర్బీఎంలో కేంద్రం కోత విధించింది. దీంతో ఏటా రూ.5వేల కోట్లు నష్టపోతున్నాయం. కేంద్రం వైఖరి వల్ల ఐదేళ్లలో రూ.25వేల కోట్లు నష్టపోయాం. ధరణి పుణ్యమా అని 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయి. రైతు చనిపోయిన వారంలోనే ఆ కుటుంబానికి రూ.5లక్షలు వస్తున్నాయి'' అని సీఎం కేసీఆర్ వివరించారు.

ఎన్నికల్లో ఎవరికి పిండం పెట్టాలో ప్రజలే నిర్ణయిస్తారు

సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. చనిపోయేంతవరకు జయశంకర్ తెలంగాణపై రాజీపడలేదు. తెలంగాణను ముంచిందే కాంగ్రెస్ పార్టీ. ఏ ఒక్క లీడర్తోనే తెలంగాణ రాలేదు. తెలంగాణ రాష్ట్రం 50 ఏళ్ల సుదీర్ఘ పోరాటం. తలసారి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. ఉన్న తెలంగాణను తుడిచేసింది కాంగ్రెస్, జవహర్లాల్నెహ్రూ అని అన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ కర్కశంగా వ్యవహరించింది. 1969లో ఉద్యమం ఉవ్వెత్తున్న ఎగిసిపడితే ఆనాడు ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ వ్యతిరేకించారు. టీడీపీ హయాంలో తెలంగాణలో పరిస్థితులు మరింత దిగజారాయి. చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచారు. తాగునీటి కోసం 2.5 లక్షల కిమీల పైప్లైన్ వేశాం. కాంగ్రెస్ హయాంలో 35వేల చెరువులు మాయమైపోయాయి. తెలంగాణ ఏర్పడక ముందే మిషన్ కాకతీయ పేరు పెట్టాం. కాళేశ్వరమే లేకపోతే తుంగతుర్తి, డోర్నకల్, కోదాడకు నీల్లు వచ్చేవా?. ఒకప్పుడు ఎండిపోయిన గోదావని నేడు సముద్రాన్ని తలపిస్తోంది. దక్షిణ తెలంగాణకు రేపటి వర ప్రదాయిని కాళేశ్వరం.

ఇండియాలోనే మొత్తంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఎంత క్రమశిక్షణ పాటిస్తే.. 24 గంటల విద్యుత్ సాధ్యమవుతుంది. 24 గంటల కరెంట్ ఇస్తుంటే అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎవరికి పిండాలు పెట్టాలో ప్రజలే నిర్ణయిస్తారు. కాంగ్రెస్ నేతలా మాకు నీతులు చెప్పేది. మన్యం కష్టాలు కాంగ్రెస్ చరిత్ర అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఢిల్లీ బీజేపీ అగ్రనేతలు తెలంగాణకు వస్తా పోతా ఉంటారు.. నెల రోజుల్లో ప్రభుత్వాన్ని పడగొడతాం అంటారు. మోదీకి మన మీద ఏం పగనో మనకు తెలియదు. జీరో ఫ్లోరోసిస్ రాష్ట్రం ఇండియాలో ఒక్క తెలంగాణ మాత్రమే. బీజేపీ వైఖరేంటో ఎవరికీ అర్థం కాదు. వందేభారత్ రైళ్లకు వందసార్లు జెండా ఊపి ప్రారంభిస్తారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై కూడా కేసీఆర్ విమర్శలు చేశారు. రైల్వేస్టేషన్ లిఫ్టుని కూడా బీజేపీ నేతలు జాతికి అంకితం చేస్తారు' అంటూ సెటైర్లు వేశారు.

ఆర్టీసీ ఉద్యోగుల విలీనం బిల్లుకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 6 (మనం న్యూస్): ఆర్టీసీ ఉద్యోగుల విలీన బిల్లు, పురపాలక చట్టసవరణ బిల్లును శాసనసభ ఆమోదించింది. రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆర్టీసీ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్పొరేషన్ ఆస్తులు యథాతథంగా ఉంటాయని స్పష్టం చేశారు. 'కార్మికుల బకాయిలను కూడా చెల్లిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పీఆర్సీ ఆర్టీసీ ఉద్యోగులకు వర్తిస్తుంది' అని తెలిపారు. ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఆర్టీసీని నష్టాల్లోంచి గట్టెక్కించేందుకు ఎంతో కృషి చేశామన్నారు.

గవర్నర్‌కు ధన్యవాదాలు.. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తాం: సీఎం కేసీఆర్

'ఆర్టీసీ బిల్లుపై గవర్నర్ తెలిసీ తెలియక అనవసరంగా వివాదం కొనితెచ్చుకున్నారు. ఆర్టీసీ పెట్టిందే ప్రజారవాణా ఉండాలని. కాలక్రమంలో ఆ సంస్థ నష్టాల్లో కూరుకుపోయింది. నేను కూడా రవాణాశాఖ మంత్రిగా పనిచేశా. ఆరోజుల్లో ఆర్టీసీ రూ.14కోట్ల నష్టాల్లో ఉండేది. ఆ నష్టాన్ని పూడ్చి.. వివిధ ప్రక్రియల ద్వారా మరో రూ.14 కోట్ల ఆదాయం తెచ్చాం. డీజిల్ ధర పెరగటం ఆర్టీసీకి పెను భారంగా మారింది. ఆర్టీసీలో రోజుకు 6లక్షల లీటర్ల డీజిల్ వినియోగిస్తారు. ఆర్టీసీ పరిస్థితిపై కేబినెట్లో 5 గంటలు చర్చించాం. చివరికి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలోకి తీసుకోవాలని అనుకున్నాం. ఏ పని చేసినా ప్రభుత్వానికి ఒక బాధ్యత ఉటుంది. యువ ఐఏఎస్ ఆఫీసర్లను నియమించి ఆర్టీసీని గాడిలో పెడతాం. ఆర్టీసీ ఆస్తులపై కన్నేశామని కొంత మంది విమర్శిస్తున్నారు. అది పూర్తిగా అవాస్తవం. ప్రభుత్వ పరంగా ఆర్టీసీని మరింత అభివృద్ధి చేస్తాం, బస్ స్టేషన్లను ఆధునికీకరిస్తాం. అవసరమైతే మరి కొంత భూమి సేకరిస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తాం.ఉద్యోగ భద్రత వస్తుందని వారు కూడా సంతోష పడుతున్నారు. గవర్నర్ గారు పనిలేని పని పెట్టుకొని 96 క్లారిఫికేషన్లు అడిగారు. చివరికి గవర్నర్‌గారికి జ్ఞానోదయమై ఆర్టీసీ బిల్లు ఓకే చేసి పంపించారు సంతోషం. ఆర్టీసీ కార్మికుల పక్షాన, నా పక్షాన గవర్నర్ గారికి ధన్యవాదాలు'' అని సీఎం కేసీఆర్ తెలిపారు. ఆర్టీసీ బిల్లు ఆమోదం పొందిన తర్వాత శాసనసభ నిరవధిక వాయిదా పడింది.

చేనేత రంగానికి కేంద్రం చేయూత

(మొదటిపేజీ తరువాయి)

కిషన్‌రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన హైదరాబాద్‌లో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 7న చేనేతలకు దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్లస్టర్‌లను వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు చెప్పారు. చేనేత దినోత్సవం రోజు ప్రతి ఒక్కరూ చేనేత దుస్తుల్ని ధరించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం వారి సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నట్టు వివరించారు. పోచంపల్లి చీరలు అమెరికా, ఆస్ట్రేలియా,ఇజ్రాయిల్ దేశాల్లో అమ్ముతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 15 శాతం నూలు సబ్సిడీతో అందిస్తోందని చెప్పారు. దేశంలో వ్యవసాయం తరువాత చేనేత రంగం మీదనే ఎక్కువ మంది ఆధారపడి బతుకుతున్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. వరల్డ్ బెస్ట్ టూరిజం కేంద్రంగా పోచంపల్లి గుర్తింపు పొందినట్లు తెలిపారు. చేనేత సంఘానికి ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఎగురవేస్తుందని అధికారంలోకి రాగానే ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో, హాస్టల్‌లలో చేనేత బెడ్ షీట్‌లు, బట్టలు పంపిణీ చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆత్మహత్యలను నివారించాలని కోరారు. రాష్ట్రానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు.

డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ మహమ్మారి ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్యం మీద తన గుత్తాధిపత్యం స్థాపించుకోవడానికి, కొనసాగించుకోవడానికి చేస్తున్న ప్రయత్నం మే 2024 కల్లా పూర్తి కావాలని భావిస్తోంది. వీటి ద్వారా అన్ని దేశాలలో ఆరోగ్యంపై జాతీయ ప్రణాళికలను శాసించే విధంగా ఈ ఒప్పందాలను తయారు చేస్తున్నారు. ముసాయిదా ఒప్పందాల గురించి చర్చించడం ప్రారంభించారు. అయితే, ఇది కేవలం ఆరోగ్య రంగం కాకుండా ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారం తదితర రంగాలకు కూడా తన 'ప్రభావం' విస్తరించే ప్రయత్నంలో డబ్ల్యూహెచ్ఓ ఉంది. దీని వెనుక ఉన్న శక్తులు బిల్ గేట్స్, క్లాస్ శ్వాబ్ (వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్) వంటి ప్రముఖులు ఉన్నారు. ఒక ప్రపంచ ప్రభుత్వాన్ని, ఒక కొత్త ప్రాపంచిక వ్య

జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దాం

- తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమస్ఫూర్తిప్రదాతకు ఘన నివాళులు

గజ్వేల్, ఆగస్టు 06, మనం న్యూస్: తెలంగాణ సిద్ధాంకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొ. జయశంకర్ సార్ అని, ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడిగా తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్ధేశం చేసిన మహనీయుడు ప్రొ. జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించా ల్సిన అవసరం మనందరిపై ఉందని టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ సుంచు నరేందర్, కో కన్వీనర్ విద్యాసాగర్‌లు అన్నారు. ఆదివారం ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొ. జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు , భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అజరామరం అన్నారు. తెలంగాణ సాధన కోసం వ్యూహాలు రచిస్తూ రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయ్యా రన్నారు. ఆయన భౌతికంగా లేనప్పటికీ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వతం నర్సయ్య, పిల్లి రాములు, నేతి శంకర్, తాళ్ల నాగరాజు, మాచ

పురం యాదయ్య, కన్వీనర్లు పంబాల ఎల్లయ్య, జల్లెల శ్రీనివాస్, కటు కం రాజయ్య, సత్యనారాయణ, మధుసూదన్, ఉపాధ్యాయులు కృష్ణ, శ్రీనివాస్, మీనయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

– మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వాప్నికుడు ప్రొ. జయశంకర్ జయంతి సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి

పాలనలో నాడు తెలంగాణకు జరిగిన నష్టాలు, అన్యాయాలను వివ రిస్తూ తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షలను ప్రజల్లో ఉద్యమ భావ జాలాన్ని ప్రొ. జయశంకర్ రగిలించారన్నారు. జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించి మొక్కవోని దీక్షతో సాహసోపేత పోరాటం చేసి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సకల జనుల అభ్యున్నతి సాధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రొ. జయశంకర్ కలను సాకారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, ఏఎంసి సిబ్బంది నాగరాజు, ఆంజనేయులు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి సేవలు చిరస్మరణీయం

మిరుదొడ్డి, ఆగస్టు 06, మనం న్యూస్: దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన కార్యకర్తల్లో నింపిన ఉత్తేజం ఇప్పటికీ మరువలేమన్నారు. తెలంగాణ ఉద్యమం దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి నేతృత్వంలో దుబ్బాక నియోజకవర్గమే కీలక పాత్ర పోషించిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిం చారు. ఈకార్యక్రమంలో మోతె గ్రామ తెరాస నాయకులు, పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

రైతు సంక్షమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకం శ్రీరాములు

మిరుదొడ్డి, ఆగస్టు 06, మనం న్యూస్: రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెరాస జిల్లా నాయకులు ర్యాకం శ్రీరాములు అన్నారు. ఆదివారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపి పార్టీల నాయకులు వారి పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే తెరాస పార్టీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, ప్రాజెక్టుల నిర్మాణంతో రైతన్నకు సాగునీరు అందుతుందన్నారు. రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ పథకాలు నేడు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకనే బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

మేమున్నాం.... అధైర్యపడొద్దు

చిన్నకోడూరు, ఆగస్టు 06, మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ బాబుమియా ఇటీవల ఖత్తర్‌లో మృతి చెందాడు. చిన్నకోడూరు ప్రభుత్వ పాఠశాల 2021 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ బాబుమియా కుటుంబానికి మేము అండగా ఉంటా ం... అధైర్యపడొద్దంటూ భరోసానిచ్చారు. ఏ సమయమైనా , ఎప్పు డైనా సహాయం చేస్తామంటూ హామీ ఇచ్చి బాబుమియా పిల్లల చదు వుల నిమిత్తం రూ. 72 వేలు అందించారు. తమ బ్యాచ్ స్నేహితుల సహాయంతో మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏదుల్ల దేవేందర్‌రెడ్డి, బంక శ్రీశైలం, చంద్రం, గిరిబాబు, బాలయ్య, సంపత్ తదితరులు ఉన్నారు.

అదుపు తప్పిన బైక్

- భార్యభర్తలకు గాయాలు

చేర్యాల, ఆగస్టు 06, మనం న్యూస్: హాస్టల్‌లో చదువుతున్న కూతురును కలవడం కోసం భార్యభర్తలు ప్రయాణిస్తున్న మోటారుసైకిల్ అదుపుతప్పి కింద పడడంతో ఇరువురికి గాయాలైన సంఘటన నరసాయిపల్లి రోడ్డు సమీపంలో చోటు చేసుకుంది. చేర్యాల నుండి నరసాయిపల్లి వెళ్లే రోడ్డు మార్గమధ్య చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన బొడ్డు స్వప్న, బొడ్డు రాజులు తమ కూతురు హాస్టల్‌లో చదువుతుండగా పలకరించడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో చేర్యాల – నరసాయిపల్లి రోడ్డు మార్గమధ్య బైక్ అదుపుతప్పి కింద పడింది. దీంతో స్థానికులు 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందిం చగా టెక్నీషియన్ సుల్తాన్ రాజు, పైలెట్ యాదయ్య వెంటనే వారికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ఏరియా ఆసు పత్రికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం, జిల్లా కో ఆర్డినేటర్ కుమారస్వామి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం, ఆపద సమయాల్లో 108 సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు తెలిపారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

కొండపాక, ఆగస్టు 06, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్య పరంగా ఆర్థికంగా లేక చికిత్స చేయించుకున్న వారికి ఆసరాగా ఉండేందుకు సీఎంఆర్ఎఫ్ అందిస్తుందని ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ అన్నారు. ఆదివారం రోజున కుకునూరుపల్లి గ్రామానికి చెందిన మల్కి సాయవ్వకు మంజూరైన రూ.28 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం, వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.

నిండు సభలో పచ్చి అబద్ధాలాడుతున్న ఎమ్మెల్యే రసమయి

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

బెజ్జంకి, ఆగస్టు 06, మనం న్యూస్ః మానకొండూరు నియోజక వర్గంలో ఎల్ఓసి ఇవ్వకుండానే ఇచ్చారని, గురుకుల పాఠశాల విష యంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిండు సభలో అబద్ధాలు మాట్లా డుతున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులతో రసమయి దిష్టిబొమ్మ దహనం చేసినట్లు మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మేమున్నామని భరోసా ఇవ్వాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభలో కచేరి సభల కోసం నిర్వహించినట్లుగా ఉందని, ఆ సభలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసి కూడా అబ ద్ధాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇల్లంతకుంట మండలం సోమారంపేట సర్పంచ్ ఆనందరెడ్డికి ఎల్ఓసి ఇవ్వకున్నా ఇచ్చామని చెప్పగా ఆ సర్పంచ్ కుటుంబ సభ్యులు ఇవ్వలేదని తెలియజేశారన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీలకు పదిహేను లక్షల ప్రభుత్వ ప్రోత్సాహం ఎమ్మెల్యే ఇస్తామని పది లక్షల ప్రోత్సాహం సర్పంచ్‌కు ఇచ్చి ఉంటే అప్పులు

చేసేవారు కాదన్నారు. ఎల్ఓసి ఇవ్వకుండానే ఇచ్చామని చెప్పిన ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పి బిల్లులతో సహా ప్రోత్సాహకాలు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శానగొండ శ్రవణ్ కుమా ర్, రొడ్డ మల్లేశం, ముక్కెర కొమురయ్య, బండిపల్లి రాజు, కొంకటి రాములు, దోనె వెంకటేశ్వర్‌రావు, సంగెం రాజేందర్, చెలివేరు రాజిరెడ్డి, రెడ్డి రామకృష్ణరెడ్డి, శీలం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి ప్రొ.జయశంకర్

దుబ్బాక టౌన్, ఆగస్టు 06, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి తెలంగాణ జాతిపిత స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్ అని మయబ్రహ్మ వడ్రంగి సంఘం సభ్యులు పేర్కొన్నారు. ప్రొ. జయశంకర్ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రొ. జయశంకర్ ప్రజల్లో చైతన్యం నింపి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా కృషి చేశారన్నారు. అంతరించిపోతున్న చేతివృత్తులను అభివృద్ధి చేసే విధంగా ప్రతి విశ్వకర్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని, ప్రతి కుటుంబానికి బీమా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకోజి వెంకట్‌రాజ్, బెజ్జంకి నాగ భూషణం, సుంకోజి కరుణాకర్, పుల్లూరి రాజు , టీచర్ రాజు, సుంకోఉ ప్రవణ్, కుమార్, బెజ్జంకి వంశీకృష్ణ, సుంకోజి నరసింహులు, యాదగిరి, వెంకటస్వామి , మాదాసు సంతు, పరిపూర్ణాచారి, కుమారస్వామి, నరసింహచారి, బెజ్జంకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ నంగునూరులో ఋతుప్రేమ అమలు కీలకం

- ప్రజలంతా భాగస్వామ్యమై విజయవంతం చేయాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు

నంగునూరు, ఆగస్టు 06, మనం న్యూస్: స్వచ్ఛ నంగునూరు సాధించడంలో భాగంగా ఋతుప్రేమ కీలక పాత్ర పోషిస్తుందని, మహిళా సభ్యులు ఆరోగ్యానికి సాయం, సేవ అందించే కార్యక్రమంగా ఋతుప్రేమను భావిం చాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం రోజున నంగునూరు మండల ప్రజాపతి నిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, డిపిఓ దేవకిదేవి, పర్యావరణ ప్రేమికురాలు డా. శాంతి, మండల, గ్రామ అధికారులు, సిబ్బందితో మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే

నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్, రూరల్, నారాయణ రావుపేట, చిన్నకోడూరు మండలాల్లో ఋతుప్రేమ అమలు పూర్తయిందని, సోమవారం నుండి నంగునూరు మండలంలో కూడా ఋతు ప్రేమ కార్యక్రమం చేపట్టాలని, వారం రోజుల్లో మం డలంలోని అన్ని గ్రామాల్లో పూర్తి చేయాల న్నారు. ఇందుకు గ్రామ ప్రజాప్రతినిధుల భాగ స్వామ్యం అవసర మని, క్షేత్ర స్థాయిలో అధికార సిబ్బంది సహకరించాలని కోరారు. మహిళల ఆరోగ్యం కాపాడడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మహిళలు డబ్బు ఆదా చేసిన వారవు తారని వివరించారు. అంతకుముందు జిల్లా అడిష నల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాతూ ఈ వారమే ఋతుప్రేమ సొసైటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం రోజున సూర్యాపేట మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్ల బృందం సిద్దిపేట రానుందని, సిద్దిపేట స్వచ్ఛబడితోపాటు నంగునూరు మండలం అక్కెన పల్లిలో జరిగే ఋతుప్రేమ కార్యక్రమంలో హాజరవుతారని తెలిపారు.

దళితబంధు కాదు దళారుల బంధు

- సర్పంచ్, ఎంపీపీల దిష్టిబొమ్మ దహనం

కొండపాక, ఆగస్టు 06, మనం న్యూస్: ప్రభుత్వం అందించేది దళితబంధు కాదు దళారుల బంధు అని దళితుల పేరుతో దగా చేస్తు న్నారని ఆరోపిస్తూ స్థానిక సర్పంచ్, ఎంపిపిల దిష్టిబొమ్మను దళితులు దహనం చేశారు. దళితబంధు పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో నాయకుల అనుచరులకే ప్రాధాన్యం ఇచ్చారంటూ కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో దళితులు గ్రామ సర్పంచ్, ఎంపిపిల దిష్టి బొమ్మలను ఆదివారం గ్రామంలో ఊరేగించి పంచాయతీ కార్యాల యం వద్ద దహనం చేశఉ. అంకిరెడ్డిపల్లి గ్రామానకిఇ ఎనిమిది దళితబంధు మంజూరయ్యాయని, ఎనిమిది మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ విషయం బయట పడడంతో గ్రామానికి చెందిన పలువురు దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుట్టుచప్పుడు కాకుండా గ్రామ ప్రజాప్రతి నిధులు వారికి ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేశారంటూ నిరసన వ్యక్తం చేస్తూ పలువురు దళితులు సర్పంచ్ బడేకోల్ లావణ్య నర్సింలు, కొండ పాక ఎంపిపి సుగుణ దిష్టిబొమ్మలను గ్రామంలో ఊరేగించి దహనం చేశారు. దళితబంధు కాదు ఇది దళారుల బంధు అంటూ నినాదాలు చేస్తూ ఊరేగించారు. అధికారులు, ప్రభుత్వం వెంటనే అర్హులైన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి ప్రొ.జయశంకర్

బెజ్జంకి, ఆగస్టు 06, మనం న్యూస్: ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ సార్ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహి పాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రొ. జయశంకర్ జయంతి సంద ర్భంగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, ఉద్యమంలో అనుసరించాల్సిన విధి విధానాలను తనదైన శైలిలో ఒక ప్రొఫెసర్‌గా ప్రజల్లో, విద్యార్థి, యువతలో చైతన్యం తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చెలుకల తిరు పతిరెడ్డి, పార్టీసీనియర్ నాయకులు కనగండ్ల తిరుపతి, ఎలుక దేవయ్య, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ శ్రీనివాస్, బెజ్జంకి మండల ఏఎంసి డైరెక్టర్ దీటి రాజు, దీటి బాల్‌నర్సు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి

ములుగు, ఆగస్టు 06, మనం న్యూస్ః ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహో న్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంతాన్ని విశ్వవ్యాప్తం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమస్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ అని వంటిమామిడి ఏఎంసి ఛైర్మన్ మహమ్మద్ జహంగీర్ అన్నారు. ఆదివారం ప్రొ. జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహ్మద్ జాంగిర్, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషాలు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో తెలంగాణ ప్రజల్లో తన రచనల ద్వారా ఎంతగానో చైతన్యం నింపారన్నారు. ప్రొ.జయశంకర్ సార్ స్ఫూర్తితో నేడు తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ద్వారా రాష్ట్రం సాధించాల్సిన ఆవశ్యకతను వివరించిన మహ నీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమి తి అధ్యక్షులు నరసింహారెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కరుణా కర్‌రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

దుబ్బాక టౌన్, ఆగస్టు 06, మనం న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని గోసాన్‌పల్లి గ్రామానికి చెందిన అక్కరాజు కుటుంబ సభ్యులను 2005-06 బ్యాచ్ తరుపున వారి చిన్ననాటి మిత్రులు పరామర్శించి రూ.30 వేల ఆర్థిక సాయం అందిం చారు. తమ మిత్రుడు మృతి చెందడం చాలా బాధా కరమని, తమతో అక్కరాజు గడిపిన జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకు న్నారు. మృత్రుని కుటుంబానికి తాము ఉన్నామంటూ భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు దేవిరెడ్డి జనా ర్ధన్‌రెడ్డి, క్రాంతి, సాగర్, వేణు, షాదుల్, దాసు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.24.5 కోట్లతో కాజీపేట రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి

- వర్చువల్‌గా దేశ వ్యాప్తంగా 508 స్టేషన్లకు శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

కాజీపేట, ఆగస్టు 6, మనం న్యూస్ : అమత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్ల పునరాభివద్ధికి ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేసారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాన్ని రైల్వే అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన ముఖ్య అతిథులు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ శాసనసభ్యుడు మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లాలోని కాజీపేట రైల్వే స్టేషన్ ను రూ.24.5 కోట్లతో అభివద్ధి చేస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి హనుమకొండ జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదలు తెలియజేసారు.నవ భారతంలో రైల్వే స్టేషన్లు అంతర్జాతీయ స్థాయిలో అభివద్ధి చెందుతున్నాయని, ఒకేసారి 508 రైల్వే స్టేషన్లను పునరాబివధి చేయడం చరిత్రాత్మకమని, ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాజీపేటలో శంకుస్థాపన చేసిన వ్యాగన్ పరిశ్రమ, పిఓహెచ్ యూనిట్ ద్వార దాదాపు 7 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయన్నారు.

పేద ప్రజల అభ్యున్నతి కొరకు ప్రధాని నరేంద్ర మోదీ కషి చేస్తున్నారని, అమత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద, తెలంగాణలోని 21 రైల్వే స్టేషన్‌లు మెరుగైన ముఖభాగాలు, విశాలమైన ప్రవేశ వరండాలు, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలను, తగిన పార్కింగ్, ఉచిత వైఫై, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్స్‌ను అభివద్ధి చేయనున్నారు. ఈ స్టేషన్ల ఆధునీకరణ వలన రైల్వే స్టేషన్లలో వ్యాపార, వాణిజ్యం, స్థానిక సామాజిక-సాంస్కతిక కార్యకలాపాలు, చేనేత, హస్తకళలను ప్రోత్సహించే ఒక వేదికగా మారుస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదష్టితో ఇప్పుడు ఉన్న ప్రజలకు ఆధునిక హంగులతో పునరాభివద్ధి చేసి ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందుతున్నాయి. ఈ అభివృద్ధిలో ట్రాఫిక్ సర్క్యులేషన్, ఇంటర్-మోడల్ ఇంటిగ్రేషన్, ప్రయాణీకుల మార్గదర్శకత్వం కోసం చక్కగా రూపొందించబడిన సంకేతాలను నిర్ధారిస్తుందన్నారు. స్టేషన్ భవనాల రూపకల్పన స్థానిక సంస్కతి, వారసత్వం వాస్తుశిల్పం నుండి ప్రేరణ పొందుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ రాఘు వేందర్రావు, రైల్వే అధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్కతిక కార్యక్రమాలతో అలరించిన పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్‌కు నివాళులర్పించిన నాయిని

హన్మకొండ, ఆగస్టు 06, మనం ప్రతినిధి : తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆదివారం హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద ఉన్న ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ సార్. ఉద్యమకారుడి నుండి మెపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారు. బీఆర్ఎస్ నాయకులకు ప్రజా ప్రతినిధులకు జయంతి కార్యక్రమం నిర్వహించేందుకు కూడా సమయం లేదా ? బీఆర్ఎస్ నాయకులూ ఆచార్య జయశంకర్ సార్‌ను పూర్తిగా మర్చిపోవడం సిగ్గు చేటు, దౌర్భాగ్యం. ఆచార్య జయశంకర్ సార్ తోపాటు పివి నరసింహా రావుకి అధికారికంగా కార్య క్రమాలు నిర్వహిస్తారని వాటిని తుంగలో తొక్కారు. తెలంగాణా ఉద్యమకారులను విస్మరించడం తోనే అర్థమవుతుంది బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎవరి మీద ఎంత ప్రేమ ఉందొ తెలుస్తుంది. బిఆర్ఎస్ నాయకులకు దోచుకోవడం దాచుకోవడానికి మాత్రం సమయం ఉంటుంది. బంగారు తెలంగాణా కలలు కన్నా ఆచార్య జయశంకర్ సార్ కళలను మీరు నెరవేర్చలేక పోయారు మీరు ఇది చాల బాధాకరం. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఏఐయుడబ్ల్యూఈసి జిల్లా అధ్యక్షుడు గుంటి స్వప్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్, సీనియర్ నాయకులు బొంత సారంగం, మంద రాకేశ్, యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందంగా అనాథ పిల్లల మధ్య స్నేహితుల దినోత్సవం

- డాక్టర్ అనితా రెడ్డి

బాలసముద్రం, ఆగస్టు 06, మనం న్యూస్: అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్, మాజీ సిడబ్ల్యూసీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ బాలసముద్రంలోని ఆనంద నిలయం అనాథ పిల్లల ఆశ్రయము పిల్లలతో స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది పిల్లలందరికీ ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టి శుభాకాంక్షలు తెలిసి స్వీట్లు, బిస్కెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ అందరు సంతోషంగా ఈ వేడుక జరుపుకుంటారు ఆ సంతోషం ఈ పిల్లలకు దూరం కాకూడదని ఇక్కడ జరిపానని తెలిపారు సంతోషం అనేది పది మందికి పంపిన ప్పుడు మనకు ఎంతో సంతప్తి కలుగుతుందని అన్నారు. వయస్సుకి, కులమతాలకు అతీతమైనది స్నేహం అని, అది ఎప్పుడు ఏ స్వార్థం లేకుండా స్వచ్ఛంగా ఉండాలని, సుఖసంతోషాలను పంచుకోవాలని పిల్లలకు డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. పిల్లలు ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్లు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందముగా కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమం ఎంతో సంతప్తి కలిగించిందని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు.

జిడబ్ల్యూఎంసీపై హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ ఉన్నత స్థాయి సమీక్ష

వరంగల్, ఆగస్టు 06, మనం ప్రతినిధి : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పైన హైదరాబాద్ నగరంలోని శాసనసభ కాన్ఫరెన్స్ హాల్లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని పురపాలక శాఖ మంత్రి కే తారక రామారావు నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నగర మేయర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. వరంగల్ నగరానికి సంబంధించిన అభివద్ధి కార్యక్రమాల పైన మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ పనుల పురోగతి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు వరంగల్ నగరానికి ఇప్పటికే ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇచ్చి నగర అభివద్ధి కోసం మద్దతు అందిస్తుందని కేటీఆర్ తెలిపారు. వీటికి అదనంగా టియుఎఫ్ఐడిసి ద్వారా మరో 250 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను వెంటనే విడుదల చేస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఈ 250 కోట్ల రూపాయల నిధులతో నగర ప్రజలకు తక్షణ ఉపశమనం లభించే అత్యంత కీలకమైన మౌలిక వసతులను కల్పించాలని మంత్రి కేటీఆర్ కోరారు. నగరంలో ఈ మధ్య వచ్చిన వరద సమస్య పైన ప్రత్యేకంగా సమావేశంలో చర్చించారు. భారీ వరదల నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి వరదలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపైన, దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించాలని కేటీఆర్ ఆదేశించారు. వరద నివారణలో భాగంగా నాలాల అభివద్ధి, నాలాల పైన ఉన్న అడ్డంకుల తొలగింపును వెంటనే చేపట్టాలని అన్నారు. నాలాలను కబ్జాల వెంటనే తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని, ఈ విషయంలో ఎలాంటి రాజకీయాలు ఒత్తిడిలకు తలగవద్దని అధికారులకు కేటీఆర్ ఆదేశించారు. కబ్జాల తొలగింపు విషయంలో పేద ప్రజలను ఒప్పించి, వేగంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలని సూచించారు. భవిష్యత్తు వరదల్లో ప్రాణ నష్టం జరగకుండా ఉండడం కోసమే ఈ కార్యక్రమం తీసుకుంటున్నట్లు వారికి తెలియజేయాలన్నారు. వరంగల్ వరదలను అరికట్టేందుకు హైదరాబాదు నగరంలో ఏర్పాటుచేసిన ఎస్ఎన్‌డిపి కార్యక్రమం మాదిరి ఒక ప్రత్యేక కార్యచరణ తీసుకోవాలని మంత్రిని నగర ప్రజాప్రతినిధులు కోరారు. హైదరాబాద్లో చేపట్టిన స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా గతంలో మాదిరే ఈసారి కూడా అదే స్థాయిలో వర్షం పడినా హైదరాబాద్ ప్రజలకు వరదల నుంచి ఎంతో ఉపశమనం కలిగిందని, ఇదే తీరుగా వరంగల్ నగరానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ వెంటనే ఇలాంటి ఒక ప్రత్యేక నాలా డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని పురపాలక శాఖ అధికారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఒకదాన్ని ఏర్పాటు చేసి అవసరమైన కార్యాచరణను చేయాలని పురపాలక శాఖ ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు. వరంగల్ నగరంలో సుదీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న కాలోజీ ఆడిటోరియం వంటి అభివద్ధి పనులలో జరుగుతున్న జాప్యం పైన మంత్రి కేటీఆర్ స్పందించారు. వీటిని వెంటనే పూర్తి చేసేందుకు అవసరమైతే ఎక్కువ సిబ్బందిని పెట్టి, అధిక షిఫ్టుల్లో పనిచేస్తూ ముందుకు వెళ్లాలని, ఈ కార్యక్రమాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చూసుకుంటుందన్న భరోసాను మంత్రి ఇచ్చారు.

బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలి

- వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వద్దిరాజు గణేష్
- వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై కేసీఆర్‌కు విజ్ఞప్తి

వరంగల్, ఆగస్టు 06, మనం బ్యూరో: సమాజంలో అగ్రవర్ణాలుగా పేరు పొందిన బ్రాహ్మణ జాతి అన్ని వర్గాలతో మమేకమై జీవన విధానాన్ని కొనసాగిస్తూనే సామాజిక, ఆర్థికపరంగా ఎంతోమందికి చేయూత నిస్తున్నామని వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడ్వకేట్స్ జాక్ కన్వీనర్ వద్దిరాజు గణేష్ తెలిపారు. ఆదివారం వరంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాలలో బ్రాహ్మణులు ముఖ్యపాత్ర పోషించారని ఇందులో న్యాయవాదులు, వైద్యులు, వివిధ రంగాలకు చెందిన మేధా వులు, పురోహితులు, అధ్యాపకులు, బ్రాహ్మణ వ్యాపారవేత్తలు సంపూర్ణ సహాయ సహకారాలు అందించారని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రాహ్మణుల పాత్రను గుర్తించి అనేక సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. జనాభా ప్రాతిపదికన లక్షలాది మంది ఉన్నప్పటికీ రాజకీయాలలో వెనుకబడి పోయామని బ్రాహ్మణ సమాజంలో ఆందోళన నెలకొన్నది, ఎమ్మెస్ రాజలింగం, డాక్టర్ పిఎస్ మూర్తి, బండారు నాగభూషణరావు వరంగల్ తూర్పు నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంచి ప్రజాప్రతినిధులుగా పేరు పొందారని తెలిపారు. ఇలాంటి తరుణంలో వరంగల్ తూర్పులో అన్ని కులాల, అన్ని వర్గాలతో సత్సంబంధాలు ఉన్నటువంటి తనను ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 27 డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందినట్లు పేర్కొన్నారు. ఇంతటి ఆదరణ కలిగి ప్రజా శ్రేయస్సును కోరి మేయర్ గా ప్రయత్నిస్తున్న సందర్భంలో బీఆర్ఎస్ అధినాయకత్వం భవిష్యత్తులో మంచి స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీనికి బ్రాహ్మణ సమాజం కూడా హర్షించిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇలాంటి తరుణంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాను అర్హుడినని వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ అన్ని బ్రాహ్మణ, వైష్ణవ, ఆరాధ్య, నియోగి మధ్య సంఘాలు ఏకతాటిన ముక్తకంఠంతో పార్టీ గౌరవ అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివద్ధి కేంద్రంలో బ్రాహ్మణ మేధావులతో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో 12 నుండి 16 లక్షల బ్రాహ్మణులు ఉన్నారని సకల జనుల సర్వేలో ప్రక టించారు. దానికి అనుగుణంగా వరంగల్ త్రినగరిలో 4,05,000 మంది బ్రాహ్మణులు వివిధ రంగాలలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. గతంలో హనుమకొండ నియోజకవర్గం నుండి బ్రాహ్మణ నాయకత్వానికి పెండ్యాల రాఘవరావు పిడిఎఫ్ నుండి ఎంపీగా, హైగ్రీవా చారి మంత్రిగా, పీవీ నరసింహారావు పార్లమెంటు సభ్యులుగా ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయిలో అనేక ఉన్నతమైన పదవులు అలంకరించగా వారి తనయుడు రెండుసార్లు గెలిచి ఒకసారి మంత్రిగా కూడా పదవి చేపట్టారు. తర్వాత డాక్టర్ ప్రసాదరావు కేవలం 3000 ఓట్లతో ఓటమి చెందడం అనంతరం కొండపల్లి దయాసాగర్ రావు పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమిపాల య్యాడు. ప్రస్తుత పరిస్థితుల్లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి వచ్చి అసెంబ్లీ ఎన్నికలలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుండి తనకు టికెట్ కేటాయించాలని ఈ సందర్భంగా వద్దిరాజు గణేష్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డాక్టర్ అసోసియేషన్ స్టేట్ ప్రైవేట్ హాస్పిటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వద్దిరాజు రాకేష్, తెలంగాణ రాష్ట్ర అర్చక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమైక్య స్టేట్ ప్రెసిడెంట్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, అడ్వకేట్స్ కార్పోరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ విజయ్ భాస్కర్, బ్రాహ్మణి అడ్వకేట్స్ అసోసియేషన్ అండ్ ఫార్మర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేంద్ర ప్రసాద్, ఫార్మర్ ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ వరంగల్ నరసింహారావు, రిటైర్డ్ కేయూ ప్రొఫెసర్ ఎస్ఎస్‌బి శర్మ, చార్టెడ్ అకౌంట్ అసోసియేషన్ ముదిగొండ విశ్వనాథం, బిజినెస్ అండ్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ఏవి సత్యమోహన్, వరంగల్ అబూప ప్రెసిడెంట్ మనోహర్ రావు, సీనియర్ జర్నలిస్ట్ పీవీ మదన్‌మోహన్ రావు, యన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ గవర్నర్ అండ్ ఐఆర్సిఎస్ మెంబర్ అండ్ రిటైర్డ్ జాయింట్ సబ్ రిజిస్ట్రర్ పొట్లపల్లి శ్రీనివాసరావు, అడ్వకేట్ అండ్ ఫార్మర్ కూడా చైర్మన్ దండపంతుల హరిహర ప్రసాద్, చకిలం సుధాకర్ రావు, సదాశివరావు, గోపాల్ పురం గాయత్రి బ్రాహ్మణ సంఘం ఉదయ మర్రి కష్ణమూర్తి శర్మ, వడ్డేపల్లి చంద్రేశ్వర బ్రాహ్మణ సంఘం సంతోష్ శర్మ, భీమారం మోత్కూరు మనోహర్ రావు, యెహె క్రెడిట్ సొసైటీ పాముల పర్తి నాగేంద్రరావు, మనిగిరి బ్రాహ్మణ సంఘం మడికొండ మోత్కూరు శ్రీనివాసరావు, దత్త గాయత్రి బ్రాహ్మణ సంఘం దేవరాజు విష్ణువర్ధన్ రావు, శ్రీ మారుతీ బ్రాహ్మణ సంఘం నాగరాజు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఘనంగా వేడుకలు

స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 06, మనం న్యూస్ : స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 89 వ జయంతి ముదిరాజ్ రాష్ట్ర యూత్ కార్యదర్శి గోరంటాల యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్ పాల్గొని ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లకావత్ చిరంజీవి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కషిని, ఆయన ధడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ భవిష్యత్తు తెలంగాణలో అభివద్ధి చాలా అభివద్ధి జరుగుతుందని అనే వారు అని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కొట్లాడిన గొప్ప మహానుభావుడు జయశంకర్ సార్ అని కొనియాడారు, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. ఈ రోజు స్వరాష్ట్ర ప్రతి ఫలాలు అందుతున్నాయి అంటే ప్రొఫెసర్ జయశంకర్ సార్ సూచనలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కషి ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల అనిల్, అజయ్, అనిల్, రాకేశ్, సిద్దు, శ్రీకాంత్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

తిరుపతిలో జరిగే ఓబిసి మహాసభకు తరలివెళ్లిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

- ఓబిసి లకు జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలి
- కేంద్రం ఓబిసిల కుల గణన చేపట్టాలి
- బైరి రవికష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు

హన్మకొండ టౌన్, ఆగస్టు 06, మనం న్యూస్ : ఆగస్టు 7 న తిరుపతిలో జరుగనున్న అఖిల భారత జాతీయ 8 వ, ఓబిసి మహాసభకు హన్మకొండ నుండి వెళుతున్న వాహనాలకు బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో 55 శాతం ఉన్న బీసీ లకు జనాభా దమాషా ప్రకారం అన్ని రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రం బీసీ కుల గణన చేపట్టాలని, కేంద్రంలో బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. దేశంలో ఓబిసిలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని, ఆగస్టు 7 న తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీ గ్రౌండ్ లో ఓబిసి జాతీయ మహాసభ నిర్వహిస్తున్నారని ఈ మహాసభ దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఓబిసి ప్రతినిధులు రానున్నారు అని అన్నారు. తిరుపతిలో జరిగే జాతీయ ఓబిసి మహాసభకు హన్మకొండ నుండి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిమల్ల యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరేగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తంగళ్ళపల్లి రమేష్ కామగోని రాజు, పంజాల మధు, జ్ఞానేశ్వర్, బోసు, జితేందర్, కడారి అనిల్ తదితరులు తరలి వెళ్లారు.

సీఎం కేసీఆర్ నోట నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రస్తావన

వరంగల్ రూరల్, ఆగస్టు 06, మనం న్యూస్: శాసనసభ సమావేశాలలో భాగంగా ఆదివారం ముఖ్యమంత్రి నోట నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రస్తా వన వచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాఖాల సరస్సు ప్రాజెక్టు విషయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి నాతో పోరాటం చేసిండు, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కు పాఖాలను లింక్ చేశాము, పాఖాల ఆయకట్టు కింద ఉన్న రైతులకు ఏ డోకా లేదు, నేడు రైతులు రెండు పంటలు దర్జాగా పండిస్తున్నారంటే కారణం అది ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పుణ్యమే అని అన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు

కాటారం, ఆగస్టు 06, మనం న్యూస్ : కాటారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బంధం బాపురెడ్డి ఇటీవల మరణించారు. భాజపా రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బంధం మల్లారెడ్డి మతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులు

- జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు
- తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్

తాండూర్ ఆగస్టు 6 మనం న్యూస్: బహుజనులకు రాజ్యాధికారము దక్కిన నాడే ప్రొఫెసర్ జయశంకర్ నివాళులు-జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ కోరితెచ్చుకున్నటువంటి తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు దక్కవలసిన ఫలాలు దక్కడం లేదని ఉద్యమకారులను విస్మరించారని అడుగడుగున అవమానాలకు గురవుతున్నటువంటి అణగారిన వర్గాలను రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని మండిపడ్డడం జరిగింది1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల సిద్ధించిన తెలంగాణలో నీళ్లు నిధులు నియామకాలు లేక అల్లాడిపోతున్నటువంటి యువతకు కందుకూరి రాజకుమార్ బాసటగా నిలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్న కలలు నిజము కావాలంటే జయశంకర్ సార్ కలలుగన్న తెలంగాణ వచ్చిన నాడే నిజమైనటువంటి స్వేచ్ఛ తెలంగాణ ఏర్పడుతుందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మహిళా బీసీ సంఘం అధ్యక్షురాలు మధులత శ్రీనివాసచారి వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే శ్రీనివాస్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పరమేశ్వర్ యాలాల పెద్దముల్ బషీరాబాద్ మండల బిసి సంఘం అధ్యక్షులు లక్ష్మణాచారి శ్రావణ్ కుమార్ నరేందర్ ముదిరాజ్ మహిళా పట్టణ ఉపాధ్యక్షులు కార్యదర్శి అనిత విజయలక్ష్మి మీడియా ఇన్చార్జ్ బసవరాజ్ బీసీ యువ నాయకులు రాము ముదిరాజ్ రాధాకృష్ణ జుంటుపల్లి వెంకట్ శివ, సాయి అజిత్ సింగ్ ఠాగూర్ మతిన్ సయ్యద్ రాజు మహేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

మహిళపై కత్తితో దాడి

- కసాబ్ గల్లీలో వెలుగు చూసిన ఘటన
- పరారీలో నిందితుడు

నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 06 (మనం న్యూస్): వివాహితర సంబంధానికి ఒప్పుకోలేదని మహిళపై కత్తితో దాడికి పాల్పడ్డ సంఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది.2 టౌన్ అశోక్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నగరంలోని కసాబ్ గల్లికి చెందిన స్వాతి, నీలేశ్ అని వ్యక్తితో వివాహితర సంబంధం పెట్టుకుంది. చిన్న పాటు మనస్పర్థలు ఏర్పడ్డాయి. తన భర్తను వదిలి నా వద్దకు రావాలంటూ తరచూ స్వాతిని నిలేష్ బెదిరించేవాడు.మహిళ ససేమిరా ఒప్పుకోకపోవడంతో ఆదివారం ఉదయం కసాబ్ గల్లీలో ఒంటరిగా ఉన్న స్వాతిపై నీలేష్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. శరీరంపై కత్తితో నాలుగు పోట్లు పొడవడంతో స్వాతి గట్టిగా కేకలు వేస్తూ కిందికి పడిపోయింది. స్థానికులు అక్కడికి చేరుకోగా నిలేష్ అక్కడ్నుంచి పరారయ్యాడు. స్వాతికి తీవ్రమైన రక్తస్రావం కావడంతో హుటా హుటిన చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న టూ టౌన్ ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివాహితర సంబంధమే ఈ ఘటన కారణమని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం మహిళ పరిస్థితి విషమంగా ఉందని ప్రభుత్వాసుపత్రి వైద్యులు తెలిపారు. స్వాతికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. నీలేష్ నాందేడ్ కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- మల్లుపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి, ఆగస్టు 06, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రత్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా జహంగీర్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాజేశం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఒరగబెట్టింది లేదన్నారు. బీజేపి, బిఆర్ఎస్ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో, రాష్ట్రంలో, కేంద్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు హర్షద్, కాంగ్రెస్ నాయకులు మహేష్ హర్షద్, శ్రీనివాస్, నాగరాజు, రాములు, బాలు, కొండల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కనకయ్య, సాయిలు, కనకరాజుతో పాటు తదితరులు ఉన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

- వైద్యులు మహేష్‌రెడ్డి, చంద్రప్రకాష్

చేర్యాల, ఆగస్టు 06, మనం న్యూస్: అప్పుడు పుట్టిన శిశువుకు తల్లిపాలే శ్రేయస్కరమని, తల్లిపాలను మించిన ఔషధం లేదని వైద్యులు మహేష్‌రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని వెంకటసాయి ఆసుపత్రి వైద్యులు చెరుకు శ్రీనివాస్ దీపాంజలి ఆధ్వర్యంలో ఆదివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గర్భిణీలకు న్యూట్రీషన్‌కిట్లు, పండ్లు వంటి పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యులు మహేష్‌రెడ్డి, చంద్ర ప్రకాష్‌లు హాజరై మాట్లాడారు. బిడ్డకు తల్లిపాలను తప్పనిసరిగా ఇవ్వాలని, అప్పుడు తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించి సహకరించి రక్షించుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లులు అపోహలు వీడి తల్లిపాలను శిశువులకు ఇవ్వాలని సూచించారు. బిడ్డ పుట్టినప్పటికి నుండి కనీసం ఆరు నెలల వరకు పసిపిల్లలకు తల్లిపాలు పట్టించడం ఎంతైనా అవసరమన్నారు. ఈ అవగాహన సదస్సులో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో పాల్గొన్న తిరుపతి

తొగుట, ఆగస్టు 06, మనం న్యూస్: తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి పాల్గొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మత్స్యశాఖ విభాగం గాంధీ భవన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి తెలంగాణ ఫిషర్‌మెన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఫిషర్‌మెన్ ఛైర్మన్ ఫెర్నాండో హాజరయ్యారు. ఈ సందర్భంగా రేపాక తిరుపతి మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనుబంధ సంస్థలు అన్ని పని చేయాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా కార్యకర్తలు కృషి చేసి రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్

దౌల్తాబాద్ ,ఆగస్టు ,6 (మనం న్యూస్): కొడంగల్ నియోజకవర్గంలో దౌల్తాబాద్ మండలానికి నూతన తహసిల్దారుగా సి. విజయ్ కుమార్, బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తాహసిల్దార్లకు స్థానచలనం జరిగింది. ఈ నేపథ్యంలో దౌల్తాబాద్ తాహసిల్దార్‌గా పనిచేస్తున్న కృష్ణయ్య బదిలీపై మరో జిల్లాకు వెళ్ళగా. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలా తాహసిల్దార్‌గా పనిచేస్తున్న సి. విజయ్ కుమార్ దౌల్తాబాద్ మండలానికి బదిలీపై వచ్చారు

రూ.2 కోట్ల నిధులతో సుల్తాన్‌పూర్ గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభం

- రెన్యూవల్ బిటి రోడ్ పనులు ప్రారంభం

దౌల్తాబాద్ ,ఆగస్టు, 6 (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కృషితో రెండు కోట్ల నిధులతో రెన్యూవల్ బీటి రోడ్ పనులను దౌల్తాబాద్ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ ,జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి ప్రారంభించారు మారుమూల గ్రామం అయిన తన సొంత గ్రామం సుల్తాన్ పూర్ గ్రామానికి రెన్యూవల్ బీటీ రోడ్‌కు నిధుల మంజూరు చేసి పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్,జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధారూర్ మర్పల్లి డివైడర్ సెంట్రల్ లైటింగ్ నిధులు కేటాయించలి

వికారాబాద్ ఆగస్టు 6 మనం న్యూస్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో, వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండల కేంద్రంలో నూతన రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ మరియు అండర్ డ్రైనేజ్ ఏర్పాటు,ధారూర్ మండల కేంద్రంలో డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, గౌరవ స్పీకర్ ద్వారా ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారిని మరియు రోడ్డు భవనాల శాఖ మాత్యులు గౌరవ వేముల ప్రశాంత్ రెడ్డి గారిని కోరిన,వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గౌరవ మంత్రి గారు సానుకూలంగా స్పందించారు.

ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

వికారాబాద్ ఆగస్టు 6 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ చంద్రమౌళి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆచార్య జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించరు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రావడానికిఅవసరమైన మార్గాలను ప్రజలకు తెలియజేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడములో ముఖ్య పాత్ర పోషించారు.అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల రైతు విభాగం అధ్యక్షులు లక్ష్మయ్య, మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మహేష్ కుమార్, నర్సింలు, యాదగిరి,మహేష్,నగేష్ గౌడ్, కెరెళ్ళి రాజు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

92 శాతం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

నిజామాబాద్, ఆగస్ట్ 06, (మనం న్యూస్) జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మాత్రల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో మొత్తం అర్హులైన విద్యార్థులు-4లక్షల 41వేల338మంది4లక్షల6వేల408 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ 92% శాతం పూర్తి చేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శనం తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం సుదర్శనంమాట్లాడుతూ మాత్రలు వేసుకొని విద్యార్థులకు ఈ నెల10న మిగతా ఎనిమిది శాతం మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి 100శాతం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని డాక్టర్ సుదర్శనం తెలిపారు.

మహాకవి దాశరథి జయంతి వేడుకలు

నిజామాబాద్, ఆగస్ట్ 06, (మనం న్యూస్) : స్థానిక ఖిల్లా జైలులో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహాకవి దాశరథి 99వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.కోటి రతనాల వీణ నా తెలంగాణ అనే గొప్ప పదాన్ని దాశరథి ఇదే జైలులో రాసారని జాగృతి శ్రేణులు గుర్తు చేశారు. వట్టికోట అళ్వారు స్వామితో కలిసి దాశరథి ఖిల్లా జైలులో 3 నెలలు శిక్షను అనుభవించిన సమయంలో పళ్లు తోముకునే బొగ్గుతో జైలు గోడలపై రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కవితలను రాసారని గుర్తు చేశారు. తొలి మలి దశ ఉద్యమాల్లో దాశరథి మాటలు పాటలు ఎందరో ఉద్యమకారులకు స్ఫూర్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, నరాల సుధాకర్, అపర్ణ, పులి జైపాల్, పంచ రెడ్డి మురళి, తిరుమల శ్రీనివాస్ ఆర్య, సందీప్, ఆకాష్, విక్కీ, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి

ఎల్బీనగర్ ఆగస్టు 6 (మనం న్యూస్): తెలంగాణ స్వాప్నికుడు, సిద్ధాంతకర్త జయశంకర్ 89 వ జయంతి ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, మంత్రి రవీంద్రరావు,న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, సునీత రెడ్డి, ఊర్మిళ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొంద్రు శ్రీనివాస్, సిద్దగోని వెంకటేష్, కంచర్ల శేఖర్, రామాచారి,శ్రీరాములు, జగన్, పబ్బు శ్రీను, హైమ, సాయికుమార్, శ్యాంసుందర్, అల్లావుద్దీన్ పటేల్, పాషా, రూపేష్, పబ్బు శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు అందించిన నాయిని

హన్మకొండ టౌన్, ఆగస్టు 06, మనం న్యూస్: హన్మకొండ శారద ఫంక్షన్ హాల్‌లో మేదరి (మహేంద్ర) ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ, వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రతిభ కలిగిన 10 వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మన రాష్ట్రానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలని అన్నారు. విద్యార్థులకు ఏదయితే ఇష్టముంటుందో ఆ రంగాల్లో రాణించడానికి తల్లి తండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మేదరి (మహేంద్ర)ఎంప్లాయిస్, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే

వరంగల్, ఆగస్టు 06, మనం న్యూస్ : అసెంబ్లీ ఆవరణలో నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలి : అదనపు కలెక్టర్

సూర్యాపేట ఆగస్టు 06 మనం ప్రతినిధిః అధికారులు జిల్లాలోని మండలాలు, గ్రామాలలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధుల (జడ్పీటిసి, ఎంపిపి, సర్పంచ్‌లకు)కు తప్పకుండా సమాచారం ఇవ్వాలని అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జడ్పి చైర్ పర్సన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసి, ఎంపిపిలు మాట్లాడుతూ.. అధికారులు తమకు ఏలాంటి సమాచారాన్ని ఇవ్వకుండానే ప్రభుత్వ సంబంధిత పనులను చేస్తున్నారని, ఏదైనా సమాచారం కొరకు ఫోన్ చేసిన పట్టించుకోవడంలేదన్నారు. మేళ్ల చెరువు, మఠంపల్లి, పాలకీడు, చింతలపాలెంలలోని ప్రభుత్వ విద్యాసం స్థలను డిఈఓ ఏనాడు పర్యవేక్షించలేదని, ఎందుకు పర్యవేక్షించడం లేదో సమాధానం ఇవ్వాలని, ఇక్కడి కొన్ని ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉండటంతో పేద విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు అధిక మొత్తంలో ఫీజులు చెల్లించి మరి పంపుతున్నారని, పాలకీడు మండలంలో పది పాఠశాలలు మూతబడ్డాయని, 22 మంది టీచర్లు లేకపోవడంతో పాఠశాలలు ముతబడ్డాయని, మఠంపల్లి మండలంలోని అచ్యతండాలో టీచర్లు లేక విద్యార్థులు పాఠశాలకు రావడం లేదని, అల్లిపురం పాఠశాలలో లెక్కల ఉపాధ్యాయుడు పురుషోత్తం విద్యార్థులను కులంపేరుతో దూషిస్తున్నారని, హుజుర్‌నగర్ పాఠశాలలోని కొన్ని

ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల నుండి పాఠ్యపుస్తకాలకు రూ.6000 లు వసూలు చేస్తున్నారని డిఈఓకు ఈ విషయాలపై ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని, అన్ని వసతులతో ప్రభుత్వం విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తుంటే జిల్లా, మండల విద్యాధికారులు మాత్రం నిద్రవస్థలో ఉంటున్నారని పేర్కొన్నారు. మిషన్ భగీరథలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలను ఇవ్వడంలేదని, కాంటాక్టర్లకు ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తున్న ఆ స్థాయిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావడంలేదని, వారి కష్టాన్ని దోపిడి చేస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని పేర్కొన్నారు. దీంతో పాటుగా గొర్రెల పంపిణి కార్యక్రమానికి సంబంధించి అధికారులు తమకు సమాచారం ఇవ్వడం లేదని, అంతేకాకుండా గురుకులాలో జరిగే ఎటువంటి కార్యక్రమానికి తమకు సమాచారం ఉండటంలేదని, ఇందు లోని నాన్ టీచింగ్ పోస్టుల ఖాళీలను వారి ఇష్టానుసారంగా డబ్బులను తీసుకుని ఇస్తున్నారని ఆరోపించారు. డీఈఓ సైతం ప్రైవేటు పాఠశాలల నుండి అధిక మొత్తంలో డబ్బును వసూలు చేస్తు వారు చేసే అక్రమా లకు వంత పాడుతున్నారని ఆరోపించారు. బస్టాండ్, దేవాలయా లు, నివాసాల వద్ద వైన్ షాపులు లేకుండా చూడాలని, ఇప్పుడు మధ్యం టెండర్లు జరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వాటిని దూరంగా పెట్టుకు నేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కష్టాలను దగ్గరగా చూసిన వ్యక్తి కనుకనే వారికి రుణమాఫి చేస్తున్నారని, అంతేకాకుండా గత ప్రభుత్వాలు చేయని విధంగా రైతులకు ఎక్కువ మొత్తంలో సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని, రైతు రుణ మాఫిపై హర్షం వ్యక్తం చేస్తు, తీర్మానం చేశారు. సమావేశానికి ముందు ప్రొ.జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని సత్యనారాయణగౌడ్, సిఈఓ సురేష్, జడ్పీటిసిలు, ఎంపిపిలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సహకార సంఘం కమిటీ ఎన్నిక

సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్ః జిల్లా కేంద్రం లోని ధర్మబిక్షం భవన్‌లో ఆదివారం కల్లుగీత కార్మిక సహకార సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘం జిల్లా అధ్యక్షుడుగా రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎల్గూరి గొవింద్, కార్యదర్శి గునగంటి కృష్ణ, సభ్యులుగా కెక్కిరేణి సత్యనారాయణ, ఐతగాని జనార్ధన్, బొమ్మగాని చిన్న మారయ్య, పాడిశెట్టి వెంకన్న, ఎల్గురి లక్ష్మమ్మ, కప్పల శశిరేఖ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ..... సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, గౌడ కులస్తుల పెద్దల సహాయ సహకారాలను తీసుకుని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఎన్నికల అధికారి నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.జయశంకర్ జీవితం తెలంగాణకే అంకితం

సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్ః ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రసాధనకే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని రాజ్య సభ సభ్యు డు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆది వారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో జయ శంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జయశంకర్ లాంటి మహోన్నత వ్యక్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లైబ్రరీ చైర్మన్ ఆయుచిత్తం శ్రీధర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్, 26వ కౌన్సిలర్ నిమ్మల స్రవంతి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో 5 కొత్త గ్రామ పంచాయితీల ఏర్పాటు

హుజూర్‌నగర్, ఆగస్టు 6, మనం న్యూస్ః హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మరో 5కొత్త గ్రామపంచాయితీలను ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ ఆదివారం ఉత్తర్వుల జీవోను జారీ చేసింది. 500 జనాబ దాటిన ప్రతితండా, గ్రామాలను గ్రామ పంచాయితీలుగా గుర్తిస్తున్న తెలంగాణ ప్రభుత్వం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆవకాశం ఉన్న 5 గ్రామాలను గ్రామపంచాయితీలుగా గుర్తించాలని ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రభుత్వానికి సంబంధిత శాఖను కొరగా తక్షణమే స్పందించిన ప్రభుత్వం 5నూతన గ్రామపంచాయితీలకు ఆమోదం తెలుపుతూ జీవో జారీ చేసింది. 1. కొండాయిగూడెం, 2 లాల్‌లక్ష్మీపురం, 3 జానాలదిన్న, 4, దుబ్బతండా, 5 జగ్గుతండాలు గ్రామపంచాయితీలుగా గుర్తించబడ్డాయి. ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో 5గ్రామపంచాయితీలుగా ఏర్పడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధ్యాపకునికి చేయూతగా తోటి సహచరులు

సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్ః జిల్లా కేంద్రం లోని పలు కాలేజీలలో తెలుగు అధ్యాపకుడిగా పని చేసిన సలీమ్ ఇటివల అనారోగ్యంతో మృతి చెందారు. ఇది తెలిసిన వివిధ ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డీగ్రీ కళాశాలలో పని చేస్తున్న తోటి అధ్యాపకులు ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు రూ. 65వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తండ రమేష్, గంజికుంట్ల గోపినాథ్, గుండాల శ్రీనివాస్, నాగే శ్వర్‌రావు, లింగయ్య, విజయకర్ పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్ః తొలి, మలి దశ ఉద్యమ కారుడు తెలంగాణ జాతిపిత ప్రో. జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలలో, పట్టణంలోని వార్డులలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి కిరణ్, డిపిఓ యాదయ్య, డిఎఓ రామారావునాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో తెలంగాణ రూపకర్త ప్రో. జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం మండల పరిషత్‌తో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, జడ్పీటిసి దూపాటి అంజలి, పాలక మండలి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్‌లు బత్తుల శ్రీనివాస్, సరిత, శ్రీలత, బుచ్చిబాబు, బిల్ కలెక్టర్‌లు, శిల్పిక, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలోః జిల్లా పోలీస్ కార్యలయంలో ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడులకను ఆదివారం డీఎస్పీలు నాగ భూషణం, రవి, ప్రకాశ్‌లు ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల గుండెల్లో శ్వాస్వతంగా నిలిచిపోయే మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని తన జీవితం మొత్తం పోరాట మేనని నేటి యువతకు జయ శంకర్ జీవితం ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, రూరల్ పట్టణ సిఐలు రాజశేఖర్, ఆశోక్‌రెడ్డి, ఆర్ఐ నారాయణరాజు, ఎస్సైలు పాల్గొన్నారు.

పేట మున్సిపాలిటీలోః స్థానిక మున్సిపాలిటీ కార్యలయంలో వైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ నిస్వార్థమైన సేవ చేశారని, దీంతో పాటు రాష్ట్రం ఎందుకు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడలో అర్థమయ్యే విధంగా అప్పటి కేంద్ర ప్రభుత్వానికి ఇక్కడి ప్రజలు వివక్షకు గురి అవుతున్న నిధులు, నియమాకాలు, నీళ్లు, ఆంధ్ర రాష్ట్రానికి ఎలా తరలివెళుతుందో పుస్తక రూపంలో ప్రచురించి, ఉద్యమ పోరాటానికి ఊపిరి పోశాడని, తన జీవితం మొత్తం రాష్ట్ర సాధనకే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్‌లు శ్రీనివాస్ గౌడ్, భరత్‌మహజన్, యాదగిరి, లక్ష్మీకాంతమ్మ, బిఆర్ఎస్ నాయకులు చంద్రు నాయక్, నాగరాజు, డీఈ సత్యరావు, శానిటరి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఎస్ ప్రసాద్, గౌస్, సురేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిః ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని గ్రంథాలయంలో చైర్మన్ గొపగాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధంతకర్త, పితమహులు ప్రో. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్‌నాయకులు తాటికొండ సీతయ్య, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, రంగారావు, వెంకటేశ్వర్లు, యాకునాయక్, సాయిలు, వెంకటనారాయణ, పరమేష్, జలేందర్, ఎల్లయ్య, శ్రీను, మల్లేష్, వెంకన్న, కృష్ణ, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు :పటేల్

సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్ః రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 28వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కాంగ్రెస్ హయంలో ప్రభుత్వం 20వేల పక్క గహాలను పేదలకు అందజేశామని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్ని ఇండ్లను పంపిణి చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందరికి రేషన్ కార్డులు, పించన్లు అందిస్తామని, భూమిలేని నిరుపేదలకు రూ. 12వేలు సంవత్సరానికి ఇస్తామని, మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలను ఇస్తామన్నారు. నియోజకవర్గ కేంద్రమైన సూర్యాపేట పట్టణంలో అన్ని వార్డులలో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయానని, తద్వారా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని తెలిపారు. గతంలో ఇక్కడ అవినితీ అధికారి కమిషనర్‌గా పని చేసిన అధికారి బదిలీపై వెళితే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తిరిగి ఇక్కడికి తీసుకోచ్చాడని, ప్రతి పనిలో 30 శాతం కమిషన్ దండుకుంటున్నాడని ఆరోపించారు. రూ. 7వేల కోట్లతో అభివృద్ధి చేశానని చెప్పుకునే మంత్రి, ఆ నిధులతో నియోజకవర్గం పురోగతి సాధించింద లేక మంత్రి అనుచరుల అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షఫిఉల్లా, శనగాని రాంబాబు, ఫరూక్, రమేష్‌నాయుడు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేయాలి

హుజూర్‌నగర్,ఆగస్టు6,మనంన్యూస్ః గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని జీపీ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు ఆదివారంకు 9వ రోజుకు చేరాయి. సీఐటీయూ నాయకులు జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామ పంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగు ణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణ మే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సమాజానికి దిక్సూచి ఆచార్య జయశంకర్

- ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

హుజూర్‌నగర్,ఆగస్టు6,మనంన్యూస్ః మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ జీవితం నేటితరం సమాజానిక ఆదర్శమన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్ పాషా, కౌన్సిలర్ కేఎల్ఎన్‌రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో... తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలలో డిప్యూటీ తహశీల్దార్ సుధా, ఆర్ఐలు షరిఫ్, సూర్యనారాయణ, వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

హుజూర్‌నగర్, ఆగస్టు 6, మనం న్యూస్ : స్నేహితుల దినోత్సవ వేడుకలను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవిభవన్‌లో యోగా గురుజీ తమ్మన నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనుష్ఠాంగ యోగా శిక్షణ శిభిరంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించిన దాని ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఒకరికి ఒకరు ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, ధరావత్ నవీన్‌నాయక్, దుగ్గి ఉషశ్రీ, ముడుంబై దామోదరచార్యులు, జానకిరాములు, గుండా నర్సింహరావు, అష్రఫ్, శ్రీనివాసచారి, ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ డే వేడుకలలో స్నేహితులంతా పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సులువ శ్రీను, చంద్రశేఖర్, సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

మణిపూర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్, ఆగస్టు 6,మనం న్యూస్ : దేశంలో మణిపూర్ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... మణిపూర్‌లో జరిగిన అమానుష ఘటనలకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. బీజేపీ పాలనలో దేశ వ్యాప్తంగా మహిళలపై, దళితులపై దాడులు నిరంతరం జరుగుతున్నాయన్నారు. మతోన్మాధం పేరుతో బీజేపీ పాలనలో జరుగుతున్న మారణహోమాన్ని ఆపాలని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాంబ శివుని జయంతి వేడుకలు

తిరుమలగిరి ఆగస్టు 06 మనం న్యూస్ః మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కొనపురి సాంబశివుడు 56వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు పయ్యాముల వెంకన్న, కడెం మల్లయ్య, యాదగిరి, లింగయ్య, సోమయ్య, లింగయ్య, మల్లయ్య, స్వామి, కిరణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా అక్రమ ఫైనాన్స్‌ల దందా

- పేదల నడ్డి విరుస్తున్న వడ్డీ
- అరెస్టులు చేసినా, తీరు మార్చుకొని వ్యాపారులు
- గుట్టుచప్పుడు కాకుండా దందా కొనసాగింపు
- బలైపోతున్న అమాయకపు ప్రజలు

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 6, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ ఫైనాన్స్ వ్యాపారం యధాతథంగా కొనసాగుతుంది. పోలీసులు పలుమార్లు దాడులు నిర్వహించి. వ్యాపారులపై చర్యలు తీసుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయలేక పోతున్నారు. అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తోన్న సిరిసిల్ల ప్రాంతంలో ఇటీవలే కొంతమందిని అరెస్టు చేయగా, వ్యాపారులు మాత్రం అదేమీ పట్టనట్లుగా మళ్లీ అదే దందాను కొనసాగిస్తున్నారు. దేనిదారి దానిదే అన్నట్టుగా ఫైనాన్స్ వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా మళ్లీ అదే దందాను నడిపిస్తున్నారు. కొందరు అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ ప్రజలను డబ్బుల కోసం ముప్పు తిప్పలు పెడుతున్నారు. అనుమతి లేకున్నా ఫైనాన్సులు నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. గతంలో కేవలం పెద్ద పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యే ఫైనాన్స్ దందా ఇప్పుడు అంతటా వ్యాపించింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతులను లక్ష్యం చేసుకుని ఫైనాన్స్ వ్యాపారులు మూడు పువ్వులు ఆరు కాయగా కొనసాగిస్తూ యథేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్నారు. రోజువారీగా, వారం రోజులకోసారి చిట్టీలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ సమయం లోపు కట్టకపోతే తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పేద మధ్యతరగతి ప్రజలు, చిరువ్యాపారులు ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకొని అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నారు. చెల్లింపులో ఒక నెల ఆలస్యమైనా ఇంటిముందుకు వచ్చి నానాగొడవ చేస్తున్నారు. బెదిరింపులకు పాల్పడుతూ దాడులకు దిగుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమంగా ఫైనాన్సులు, చిట్టీలు నిర్వహిస్తున్నప్పటికీ అడ్డుకట్ట వేయడంలో పోలీసులు అడ్డుకట్ట వేయలేక పోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపారులు ప్రజల నుంచి అధిక మొత్తంలో వడ్డీలు గుంజుతూ రూ.కోట్లకు పడగ లెతుతున్నారు.

అక్రమవడ్డీ వ్యాపారం ఇలా

చేతిలో లెక్కకు మించి డబ్బులున్న వారు చిరు వ్యాపారులు, దుకాణదారులకు వడ్డీకి డబ్బులిస్తుంటారు. రూ.10వేల నుంచి మొదలుకొని రూ. 3 లక్షలు వరకు అందిస్తుంటారు. రూ.5 నుంచి రూ. 10 చొప్పున వడ్డీతో డబ్బులు ముట్టేలా వంద రోజులు గడువు పెడతారు. మొదటనే రూ.10 వేలు తీసుకుని రూ.90వేలు అప్పగిస్తారు. ఇచ్చిన డబ్బుకు రోజుకు కొంత చొప్పున వంద రోజుల వరకు వసూలు చేస్తారు. ఇలా సిరిసిల్లలో దాదాపు వందల మంది వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారు.

ఎలాంటి అనుమతులు లేకుండానే దందాలు

నిబంధన ప్రకారం చిట్టీలు, ఫైనాన్స్ దండా నిర్వహించు కోవడానికి రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి ముందుగానే అనుమతి పొందాల్సి ఉంటుంది. చిట్టీల నిర్వహణకు సంబంధించి పూర్తి సమాచారంతో అధికారులకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలన జరిపి అనుమతిని ఇస్తారు. ఫైనాన్స్ దందాకు కూడా ఇదే మాదిరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో విచ్చలవిడిగా అక్రమ వ్యాపారాలు నిర్వహించుకుంటూ కొందరు సొమ్ము చేసు కుంటున్నారు. ప్రభుత్వ నుండి ఇలాంటి అనుసుతులు తీసుకోకుండానే యదేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారు.

పట్టించుకోని అధికారులు...

బలైపోతున్న అమాయకపు ప్రజలు

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఫైనాన్స్ వ్యాపారులు ఎక్కువగా చిట్టీలు నడుపుతూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికా రులు పట్టించుకోకపోవడం గమనార్హం. వ్యాపారులు 20 నెలల చొప్పున చిట్టీ ఇస్తారు. రూ.5 వేలు తీసుకుంటే రూ.6వేలు వసూలు చేస్తారు. ఒకవేళ డబ్బులు వెళ్లకపోతే తీవ్ర ఇబ్బం బ్బందులకు గురి చేస్తున్న పరిస్థితిలు కనబడుతున్నాయి. దీంతో పేదలు ఆర్థికం, మానసికంగా తీవ్ర ఆందో ళనకు గురవుతూ చిట్టీలు కట్టలేక, కుటుంబాన్ని పోషించులేక నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వం అందించే రుణాలపై పేదలకు పూర్తి అవగాహన కల్పించడంలో అధి కారులు పూర్తిగా విఫలమవుతున్నారు. రైతులకు వ్యాపారులు సాగు కోసం రైతులకు బ్యాంకులు ఇచ్చే రుణం సరిపోక, కౌలు చేసుకునే రైతులకు బ్యాంకురుణం రాకపోవడంతో దీన్ని లక్ష్యంగా చేసుకుంటున్న వ్యాపారులు వారిని ఆసరాగా చేసుకుని సాగు సమయంలో డబ్బులు ఇచ్చి అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు. దీంతో ఆయామకపు ప్రజలు, రైతులు మాన సికంగా నలిగిపోతున్నారు. అవగాహన లేక మహిళలకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ఏర్పాట్లు చేసింది. కానీ గ్రామాల్లో సరైన అవగాహన లేక ఫైనాన్స్ వ్యాపారులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించడానికి చర్యలు చేపట్టాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో వ్యాపారులు ఇదే అదునుగా చేసుకొని వ్యాపారం కొనసాగిస్తూ లక్షల రూపాయలు కూడబెట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ వ్యాపారం. గుట్టుచప్పుడు కాకుండా గ్రామాల్లో చాపకింద నీరులా కొనసాగుతూనే ఉంది. అధిక వడ్డీతో పాటు డాక్యు మెంటేషన్ చార్జీలు అధికంగా రుద్ద తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదనే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి వ్యాపారుల ఆగ చాలను అరికట్టాల్సిన ప్రజలు కోరుతున్నారు.

తూతూ మంత్రంగా తనిఖీలు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిదిలో ఫైనాన్స్, చిట్టీల వ్యాపారా లను నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పుడో ఒకసారి తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ చేతులు దులు పుకుంటున్నారని తెలుస్తోంది. అధికారులు తనిఖీకి వస్తున్నట్లు సమాచారం ముందే లీక్ అవుతుండడంతో కొందరు అక్రమ వ్యాపారులు అప్పటికప్పుడు జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు వచ్చి నామమాత్రపు తనిఖీలు చేస్తూ పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ వ్యాపారాలు చేపడుతున్న వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎంపీ బండి సంజయ్‌ని కలిసిన బిజెపి నాయకులు

తిమ్మాపూర్, ఆగస్టు 6, (మనం న్యూస్): కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను ఆదివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి నాయకులు కలిశారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైల్వే స్టేషన్ లను ఆదునీకరించే క్రమంలో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ కార్యక్రమాన్ని వర్చువల్ గా మోడీ ప్రారంభించారు. కరీంనగర్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామస్తులు, బిజెపి కార్యకర్తలు ఎంపీ ని కలిసి గ్రామంలోని కాశలకుంట ఇటీవల బారీ వర్షాలకు దెబ్బతిన్న సందర్భంగా నిధులు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, గర్రెపల్లి యాదగిరి గౌడ్, తదితదితరులు పాల్గొన్నారు.

కోరా, జాన్సన్ పాఠశాలల్లో స్నేహితుల దినోత్సవ సంబరాలు

కరీంనగర్, ఆగష్టు 6, (మనంన్యూస్): నగరంలోని కోరాజాన్సన్ పాఠశాలల విద్యార్థులు ఆదివారం రోజున స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు అట పాటలతో పాఠశాల ప్రాంగణాన్ని కోలాహాలంతో నింపారు. ఈ సంధర్భంగా పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరిక్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్నేహ భావం పెంపొందించాలని సృష్టిలో ఎలాంటి అరమరికలు లేని బంధం ఒక స్నేహానికే ఉందని తెలిపారు. స్నేహం అనేది జీవితంలో ఒక అద్భుత అవకాశం అని స్నేహనికి వయసు తారతమ్యాలు ఉండవని విద్యార్థులు పాఠశాల విద్యాభ్యాసం నుండే స్నేహపూరిత వాతావ రణాన్ని అలవరచు కోవాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియచే సుకొని ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకున్నారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు వారి తల్లితండ్రులకు స్నేహి తుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో 'జిగేల్''- 2023

కరీంనగర్,ఆగష్టు 6, (మనంన్యూస్): స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల వారి ఆధ్వర్యంలో 'అల్ఫోర్స్ జిగేల్-2023' పేరుతోఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అల్ఫోర్స్‌విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి ,ప్రముఖ వ్యక్తీత్వ వికాస నిపుణులు కె. అనితతోముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్‌విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని తెలిపారు.విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళిక బద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికితీయడానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేసారని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయాలని కోరారు. వేడుకలను పురస్కరించుకొని దేశంలోని ప్రతిష్టాత్మాక ఐఐటిల్లో, ఎన్ఐటిల్లో, మెడికల్ కళాశాల్లో సీట్లను సాధించిన విద్యార్థులను చాలా ఘనంగా సత్కరించారు మరియు భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. వేడుకలలోభాగంగా విద్యార్థులు ప్రదర్శించిన టువంటి ఊహాన పడితే, బుల్లెట్బండి, జైశ్రీరామ్' జైశ్రీరామ్, హాపిడేన్ హాపిడేన్, బర్సెరే మేఘా, మేఘా నృత్యాలు చాలా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో అన్ని కులాలకు పెద్ద పీట

- జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణరాఘవ రెడ్డి

సిరిసిల్ల, ఆగష్టు 6, (మనంన్యూస్)తెలంగాణ ప్రభుత్వంలో అన్ని కులాలకు పెద్ద పీట వేస్తుందని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణ రజక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జడ్పీ చైర్ పర్సన్‌న్యాలకొండ అరుణ రాఘవరెడ్డిలు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ రజక సంఘం అధ్యక్షులు మరియు పాలక వర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు పెద్ద పీఠ వేస్తుందన్నారు. రజకులకు మోడ్రన్ దోబీ ఘాట్లు, ఇస్త్రీ షాప్ లకు 250 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరనారి చాకలి అయిలమ్మ జయంతి, వర్ధంతి లను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా మంత్రి కేటీఆర్ గారి ప్రత్యేక చోరవతో సిరిసిల్ల పట్టణంలో రజకుల కు మోడ్రన్ దోభీ ఘాట్ ను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, రాష్ట్ర రజక సంఘాల చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, నటుడు సదానందం, జిల్లా రజక సంఘం అధ్యక్షులు దుబ్బాక రమేష్, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి మహేందర్, పాలక వర్గం సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ

కోరుట్ల, ఆగస్టు 6, (మనం న్యూస్): లయన్స్ క్లబ్ అఫ్ కోరుట్ల కోటి నవదుర్గ వారి ఆధ్వర్యంలోపట్టణంలోని ప్రభుత్వ దవాఖాన లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆదివారం పండ్లు, బ్రెడ్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల యొక్క విశిష్టతను తెలుపుతూ చంటి పిల్లలకు మొదటి 6 నెలలు తల్లిపాలు అమృతంతో సమానమని అలాగే ఆకు కూరలు, పండ్లు, గుడ్లు వంటి బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని తెలుపారు.

అనంతరం 20 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పండ్లు, పాలు, బ్రెడ్ పాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అ ధ్యక్షులు వనపర్తి రమ్య , సెక్రెటరీ కుందారపు ప్రేమలత వైద్యులు శ్రీమతి వేముల సునీతా రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఖనిలో ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

గోదావరిఖని, ఆగష్టు 6, (మనం న్యూస్): గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పలువురు నాయకులు పార్టీలకు, యూనియన్లకు అతీతంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి ఫ్రెండ్ షిప్ డే సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్,మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ,అడ్వకేట్ పూర్మ శ్రీనివాస్ నాయకులు జిమ్మీ బాబు,దిటి బాలరాజు,మోహిద్ సన్నీ,గుంపుల ఓదెలు, సిరాజుద్దీన్, కుక్కల రాజయ్య, పల్లెల రమేష్, శ్రీనివాస్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

కరీంనగర్ క్రైం, ఆగష్ట 6, (మనంన్యూస్): తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి ఏ లక్ష్మీనారాయణ ముందుగా ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదని, తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపిసి ప్రతాప్, ఆర్ఐలు యం సురేష్, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి

రామకృష్ణాపూర్, ఆగష్టు 06, (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ క్రీడా ప్రాంగణంలో క్యాతనపల్లి పురపాలక సంఘం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి ఆధ్వర్యంలోసుమారు 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ జంగం కళ, కమీషనర్ వెంకట నారాయణ,వైస్ చైర్ పర్సన్ అర్రం విద్యా సాగర్ రెడ్డి,కౌన్సిలర్లు రేవెల్లి ఓదెలు,జీలకర మహేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని కలిసిన బిజెపి నాయకులు

మానకొండూరు, ఆగస్టు 6, (మనంన్యూస్): ఎంపి బండి సంజయ్ ఇటీవలబిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులై తొలిసారి కరీంనగర్ కు వచ్చిన సంధర్భంగా బిజెపి మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు బండి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి సున్నాకుల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాష వేణి ప్రతిప్ యాదవ్, పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను కలిసిన తొర్రూరు శ్రేణులు

తొర్రూర్, ఆగస్టు 6 (మనం న్యూస్): బీజేపీ పూర్వపు రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై భాద్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం తొర్రూర్ బీజేపీ శ్రేణులు కరీంనగర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేత్రృత్వం లో భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతూ ప్రపంచ అగ్ర దేశాల సరసన నిలిచింది అని తెలిపారు.క్రమశిక్షణతో కష్టపడి పనిచేసే వారికి బీజేపీలో అవకాశాలు చాలా లభిస్తాయని తెలిపారు.రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం నిరంతరం ప్రజలతో మమేకమై క్షేత్ర స్థాయిలో కష్టపడి పని చేయాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలో కమలం జెండా ఎగురవేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి అందుకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన కుమార్, పెదవంగర మండలం అధ్యక్షుడు బొమ్మ నబోయిన సుధాకర్, తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్ పాల్గొన్నారు.

గద్దర్‌కు విప్లవ జోహార్లు

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి, ఆగష్టు 6 (మనం న్యూస్): విప్లవ గేయాలతో లక్షలాది మంది ప్రజలను ఆలోచింపచేసిన గద్దర్ మృతి కళారంగానికి తీరనిలోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఐకాన్‌గా నిలిచిన గొప్పగాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి క మ్యూనిస్టు, ప్రగతిశీల, లౌకిక ,ప్రజాస్వామిక శక్తులకు తీరనిలోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోహార్లు తెలిపారు. కుటంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

తిరుమలగిరి ఆగస్టు 06 మనం న్యూస్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నాయకులు బాష పంగు భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 65 నుండి 70 సీట్లతో విజయఢంకా మోగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దాలన్ని హస్తం పార్టీ అధికారంలోకి రాగానే తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫి నిరు ద్యోగ భృతి, పెన్షన్ పెంపు, నిరుపేదలకు ఇండ్లు మంజురు చే స్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండి పోలీస్ వ్య వస్థను అడ్డం పెట్టుకుని నిజాలు మాట్లాడితే కేసులు పెట్టి భయ బ్రాంతులకు గురిచేస్తున్నారని, విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ నియోజవకర్గంలో ఎవరికి టికెట్ కేటాయించిన అభ్యర్థి గెలుపు కోసం సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. ఈ స మావేశంలో పత్తేపురం విజయ్, ఆ పార్టీనాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

కొండపాక, ఆగస్టు 06, మనం న్యూస్: గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెల్లారపు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కొండపాక లో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపివారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం సినియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్: పట్టణంలోని 16వ వార్డులోని శ్రీ ముత్యాలమ్మ తల్లి(బేచిరాగ్‌మాదారం) దేవాలయ నూతన పాలక కమిటీ ఎన్నికను ఆ వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు సలిగంటి వీరేందర్, సలహాదారులు జటంగి వెంకటేశ్వర్లు, వాసుదేవరావు, శ్రీనివాస్, రవీందర్, గునగంటి వెంకటేశ్వర్లు, లింగయ్య, అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మంచికంటి హనుమంతరావు, వెంకన్న, ప్రధానకార్యదర్శి ఏడుకొండలు, కోశాధికారి ఆకారపు పరిపూర్ణ, సభ్యులు ధరావత్ అజయ్, రాజు, జలంధర్, ఉపేందర్, అంబేద్కర్, అన్నపూర్ణ, దేవానాయక్ తదితరులను ఎన్నుకున్నారు.

యువత స్వశక్తితో ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

- హవల్దార్ మేజర్, మాజీ సైనికుడు ధరావత్ భాస్కర్ నాయక్
- తొర్రూరులో దావత్ దమ్ బిర్యాని సెంటర్ ప్రారంభం

తొర్రూరు, ఆగస్టు 06(మనం న్యూస్): యువత ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడి ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని హవల్దార్ మేజర్ మాజీ సైనికుడు ధరావత్ భాస్కర్ నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పాత ఎస్బిఐ దగ్గర వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ని అనుకొని దావత్ దమ్ బిర్యాని సెంటర్ ను మాజీ సైనికుడు భాస్కర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ యువత ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని తమకు తాము స్వశక్తితో ఎదగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా ధరావత్ నవీన్ నాయక్ లాగా సొంత వ్యాపారాలు చేసుకుంటూ యువతకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అవకాశాలను తమకు తామే సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా నవీన్ నాయక్ బిర్యానీ సెంటర్ ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. దావత్ దమ్ బిర్యాని సెంటర్ విజయవంతంగా వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ నవీన్ ఉన్నత స్థాయికి ఎదగాలని భాస్కర్ నాయక్ ఆకాంక్షించారు. నూతన బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు ధరావత్ జై సింగ్ నాయక్, భీమా నాయక్, నెహ్రూ నాయక్, నరేష్ నాయక్, హరీష్, శోభన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు మాతృమూర్తికి తుమ్మల నివాళి

నేలకొండపల్లి, ఆగష్టు 6 (మనం న్యూస్) : మండలంలోని అనాసాగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మేళ్లచెరువు నాగేశ్వరరావు మాతృమూర్తి సుశీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం మండల కేంద్రంలోని వాసవి భవన్లో జరిగిన ఆమె దశదిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మండలంలో ప్రజా సమస్యలపై పార్టీ కార్యకర్తలు నాయకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తుమ్మల వచ్చిన విషయం తెలుసుకున్న గత 42 రోజులుగా దీక్షలు చేస్తున్న పాఠశాల స్లీపర్లు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెన్నుపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, వెంకన్న, మస్తాన్, నాగేశ్వరరావు, కొన్నేరు కిషోర్, మంకెన వెంకటేశ్వరరావు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మరణం ప్రజా సాంస్కృతిక రంగానికి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, ఆగస్ట్ 6 (మనం బ్యూరో) : ప్రజా గాయకుడు, విప్లవ కళాకారుడు గద్దర్ మరణం విప్లవ, ప్రజాసాంస్కృతిక రంగానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆయనకు సిపిఎం జిల్లా కమిటి పక్షాన విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పేదలు, కార్మిక, కర్షక శ్రామిక జనావళిపై భూస్వాములు, పెత్తందార్లు, దోపిడీ పాలక వర్గాలు సాగిస్తున్న దోపిడిని, అణచివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆయన వ్రాసిన పాటలు తుపాకి తూటాలై ప్రజల్లో వర్గ కసిని రగిలించాయి. కార్మి కుల వేతనాలు, పేదలకుభూమి, కూలి, పోడుపోరాటాలకు, వర్గ ఉద్యమాలకు ఆయన సృష్టించిన సాహిత్యం మందు గుండై పేలిందన్నారు. ఖమ్మం జిల్లాలో నూ, రాష్ట్రంలోనూ సిపిఎం సార్థ్యంలో సాగిన ప్రజాసామాజిక సంఘాల వేదిక(టి-మాస్)లో భాగస్వామిఅయిన గద్దర్ పాటలు, మాటలతో వర్గ సామాజిక చైతన్యాన్ని కలిగించారని గుర్తు చేశారు.

నెల రోజులుగా జ్వరాలతో అల్లాడుతున్న సోంపల్లి

- డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్న వైనం...

బూర్గంపహాడ్, ఆగస్టు 6 (మనం న్యూస్) ః సుమారుగా 80 నుంచి 100 మంది డెంగ్యూ బారిన పడి ప్రాణభయాలతో కొట్టుమిట్టాడుతున్న వైనం సోంపల్లి గ్రామంలో నెలకొన్నది. ఇప్పటివరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర్ ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు వ్యవహరిస్తున్నారని ప్రజలంటున్నారు. దీంతో ప్రాణభయంతో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారుగా 80 నుంచి 100 మంది డెంగ్యూ బారిన పడి చేరారు. ఇంత దారుణమైన పరిస్థితిలో సోంపల్లి గ్రామ ప్రజలు ఉంటే కనీసం బూర్గంపహాడ్ మండల డాక్టర్లు ,సిబ్బంది ఎవరు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం నెలకొంది. ఇదే డెంగ్యూ జ్వరంతో సోంపల్లి గ్రామంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. కనీసం మెడికల్ క్యాంపులు నామ మాత్రంగా నిర్వహించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సోంపల్లి గ్రామ ప్రజలను డెంగ్యూ భారీ నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

జయశంకర్ చిత్రపటానికి పంచాయతీ కార్మికుల వినతి

కారేపల్లి, ఆగస్టు 5 (మనం న్యూస్): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని వీడియో కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న పంచాయతీ కార్మికులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలు నివాళులర్పించారు. అనంతరం తమ గోడు వినాలి అంటూ తమ సమస్యలను వినతిపత్రంగా జయశంకర్ చిత్రపటానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ 32 రోజులుగా నిరసన తెలియజేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపించడం లేదని ఇలాగే కొనసాగితే ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు కొమరయ్య, లచ్చయ్య, యాదగిరి, సుల్తానా, అచ్చయ్య, తిరపయ్య పాల్గొన్నారు.

ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ కమిటీ

కురవి, ఆగష్టు 6 (మనం న్యూస్) : కురవి ఎస్ఐ గోపి నిహ్యూమన్ రైట్స్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతుర మేష్, ఉపాధ్యక్షులు రవికుమార్ ఆదివారం మర్యాద పూర్వకగా కలిసి సన్మానించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన ఏదో ఒక అన్యాయం జరుగు తుందని, దానిని అణిచివేయడానికి మరోచోట జరగకుండా ఉండడా నికి మహబూబాబాద్ జిల్లాలో హ్యూమన్ రైట్స్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కమిటీకి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ యువరా జ్, జిల్లా సభ్యులు గోపి, జీ రమేష్ బి వినోద్ శంకర్ పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

తొర్రూరు, ఆగస్టు 6 (మనం న్యూస్): గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం అవసరమని నోద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇజ్జగాని రాంబాబు గౌడ్ అన్నారు. తీజ్ పండుగను పురస్కరించుకొని నోద హాస్పిటల్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండాలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు గౌడ్ మాట్లాడుతూ... గిరిజన యువ తులు తమకు మంచి వరుడుకావాలని దైవాన్ని కోరుతూ భక్తి శ్రద్ధల తో పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, పండుగ జరుపుకునే గిరిజన మహిళలకు చీరలు అందించడం ఆనందంగా ఉం దన్నారు. గిరిజన పండుగలు, సంస్కృతి, సాంప్రదాయాలకు సమా జంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. గిరిజన పండుగలకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని, తీజ్, సీత్లా పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ సునీత జై సింగ్, డాక్టర్ పద్మా రాథోడ్, డాక్టర్ విరించి, డాక్టర్ డాక్టర్ భగీరథ, డాక్టర్ ధరావత్ సురేందర్, డాక్టర్ మహేష్, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ మృతి తీరని లోటు

తొర్రూరు, ఆగస్టు 6(మనం న్యూస్): ప్రజా గాయకుడు, విప్లవ నిప్పు రవ్వ, గద్దర్ ఆకస్మిక మృతి తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటని వివిధ పార్టీ నాయకులు అన్నారు. డివిజన్ కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని తనదైన శైలిలో మాట పాటల రూపంలో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని తెలంగాణ ఉద్యమం వైపు నడిపిన తెలంగాణ యోధుడు గద్దరని కొనియాడారు. పాడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ పాట పాడి తెలంగాణ ప్రజల గుండెలో నిలిచిన మహనీయుడు గద్దర్ అన్నారు ఆయన మృతి తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, దీకొండ శ్రీనివాస్ గౌడ్,ఎర్ర మల్లారెడ్డి, ములుకుంట్ల నర్సయ్య, గుండగాని వెంకన్న, బోలగాని శ్రీనివాస్, పోతరాజు యాకేందర్, అల్లం జ్ఞానేశ్వర్, వల్లపు రాములు, వెంకన్న, లింగన్న, నందా నాయక్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

కురవి, ఆగష్టు 6 (మనం న్యూస్) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొరివి మండలంలోని నేరడ గ్రామంలోని నిరుపేద ఆర్యవైశ్యుడు కొత్త వెంకన్న ఇల్లు కూలిపోవడంతో మహబూబా బాద్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 101116 రూపాయలు, బియ్యం, బట్టలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగాల విజయ్ కుమార్, తల్లాడ విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు జీవీఎల్, కార్యదర్శి తవుశి వీరభద్రం, వనమాల సురేష్, వేమిశెట్టి వెంకన, (కృష్ణమూర్తి), మాలే కిరణ్, జంగాలకిరణ్, వేమిశెట్టిపార్థ, సిహెచ్ రవి, మాలే నవీన్, జగన్, గుంటూరు మురళి, హేమ చందర్, బోనగిరి లక్ష్మీనారాయణ, కామేష్, గ్రామ సర్పంచ్ గుండోజ్ శ్రీనివాస్, కే కృష్ణారెడ్డి మేఘరాజు, టి ప్రసాద్ తది తరులు అందరూ పాల్గొన్నారు.

ఆకలి తీర్చి-అండగా నిలిచి

- జిపి కార్మికులకు మధ్యాహ్న భోజనం
- ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకురాలు విజయభాయి

ఏన్కూరు, ఆగస్టు 6(మనం న్యూస్): గత 32 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్త సమ్మె చేస్తున్న 60 మంది గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి వారి ఆకలి తీర్చి, అండగా నిలిచారు కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయభాయి. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా విజయభా యి మాట్లాడుతూ. కరోనా విపత్తు సమయంలో పారిశుద్ధ్య కార్మికులపై పూల వర్షం కురిపించి గత 32 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులను సీఎం కేసీఆర్ ఎందుకు పట్టించుకోవట్లేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అటకెక్కిందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, రూ.19 వేల కనీస వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆమె కోరారు. కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మండల నాయకులు నల్లమల శివకుమార్, స్వర్ణ ప్రహ్లాద రావు, ముక్తి వెంకటేశ్వర్లు, గిద్దగిరి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, కుశన్ని రోశయ్య, బాలు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏర్పుల రాములు, అద్దంకి తిరుమల రావు, నెల్లూరి బిక్షమయ్య, గోపయ్య, కొరకొప్పుల కమలమ్మ, షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ అల్లర్లపై ప్రధాని మౌనంలో అంతర్యమేంటో..?

- వరద బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం చేయాలి
- పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

మణుగూరు, ఆగస్టు 6 (మనం న్యూస్) : మణిపూర్‌లో మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, రాష్ట్ర అంతా అల్లర్లుపెరిగి, విధ్వంసం జరుగుతా ఉంటే కేంద్రం వాటిని నిరోధించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని, అల్లర్లపై ప్రధాని నరేంద్ర మోడీ సమీక్ష చేయలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి కొందరు వీటిని ప్రేరేపిస్తున్నారని, ఇలాంటివారి వలన మానవత్వం మంటగలుగుతుందని సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు. ఆదివారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం కమటం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన వాగులు, వంకలు, చెరువులు తెగి గోదావరి పెరిగి ఇళ్లు నీట మునిగి అనేకమంది నిరాశ్రయులయ్యారని వీరందరికీ తక్షణ సాయంగా నిధులు విడుదల చేసి అందరినీ ఆదుకోవాలన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ జిల్లా కార్యవర్గ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, రేసు ఎల్లయ్య,సలిగంటి శ్రీను,శ్రీనివాస్ రెడ్డి మున్నా లక్ష్మీకుమారి, శంకర్ ,నరేందర్, ఎండి సలీం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అమృత్ భరత్ పథకంలో మధిర రైల్వే స్టేషన్ ఎంపిక

- ప్రధాని నరేంద్రమోడీ కృతజ్ఞతలు
- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

మధిర, ఆగస్ట్ 6 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా 508 అమృత భారత రైల్వే స్టేషన్ల నిర్మాణానికి ఎంపిక చేయగా అందులో మధిర స్టేషన్ ఉండడం సంతోషంగా ఉందంటూ ప్రధాని మోడీకి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. అమృత భారత రైల్వే స్టేషన్ల నిర్మాణ పనులకు వర్చువల్ పద్ధతి ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభోత్సవం చేశారు. మధిరలో జరిగిన వేడుకల్లో రైల్వే అధికారుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో అమృత్సవాలు జరుగుతున్న శుభ సందర్భంలో భారతీయ రైల్వే చరిత్రలోనే ఇది ఒక మైలురాయిగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.తెలంగాణకు తొలి వాకిలిగా ఉన్న మధిర రైల్వే స్టేషన్ కు చారిత్రక నేపద్యం ఉన్నదని, స్వతంత్ర సంగ్రామ సమయంలో మధిర ప్రాంతం నుండి నేతృత్వం వహించిన సర్దార్ జమలాపురం కేశవరావు, మిరియాల నారాయణ గుప్తా వంటి అనేకమంది త్యాగధనులు నడయాడిన ప్రాంతం మధిర రైల్వే స్టేషన్ అని అన్నారు. ఇటువంటి చారిత్రక నేపథ్యం ఉన్న రైల్వే స్టేషన్ కు అమృత పథకం కింద ఎంపిక కాబడి నిధులు విడుదల కావడం హర్షనీయమని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ నిధులతో ప్రయాణికులకు మరింత సదుపాయాలు పెరుగుతాయని అధునాతనమైన విశాలమైన వెయిటింగ్ హాల్స్ విఐపి లాంజ్ ప్లాట్ఫారం అభివృద్ధి పార్కు అభివృద్ధి వంటి కార్యక్రమాలు మధిర రైల్వే స్టేషన్ రూపు రేఖలను మార్చబోతున్నాయని శ్రీధర్ రెడ్డి అన్నారు. మధిర వాసులకు అత్యవసరమైన రైల్వే అండర్ బ్రిడ్జి కోసం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తామని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయ రాజు, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, మధిర పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు గుండా చంద్రశేఖర్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతక్కి నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కొనా నరసింహారావు, యోగేశ్వరరావు, మర్కకట్ల స్వర్ణకర్, దళిత మోర్చా జిల్లా నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు, కనపర్తి ప్రకాష్ ,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చంద్రమౌళి, బీత్తిని నాగభూషణం, మండల పట్టణ నాయకులు పగడాల నాగేంద్రబాబు, పెరుమాళ్ళపల్లి మోహనరావు, గరిడేపల్లి వేణు, కుక్కల రాము, జైపాల్, శ్రీకాంత్, వెంకటాచారి, పిచ్చయ్య, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణిలో ఏడాది పొడవునా పర్యావరణ చైతన్య కార్యక్రమాలు

- సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అండ్ ఫైనాన్స్ ఎన్ బలరామ్
- సింగరేణి విద్యా సంస్థల్లో పర్యావరణ కెప్టెన్ల ఎంపిక
- విద్యాసంస్థల్లో పర్యావరణంపై ప్రత్యేక సిలబస్

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 6 (మనం ప్రతినిధి) : సింగరేణి విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల్లో నిర్వహిస్తున్న అన్ని కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ అవగాహన, చైతన్యం పై ప్రత్యేక సిలబస్ ను బోధించనున్నామని సింగరేణి సంస్థ డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ ఎన్.బలరాం ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏడాది పొడవున అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించడం కోసం, ప్రతి తరగతి నుంచి ఒక చురుకైన విద్యార్థిని పర్యావరణ కెప్టెన్‌గా ఎంపిక చేస్తున్నామని, పాఠశాల లేదా కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక చిన్నతనం నుంచే పర్యావరణపైన అభిమానం, చైతన్యం కలిగించడం కోసం ఈ బృహత్ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో ఇలా పర్యావరణ కెప్టెన్లను విద్యా సంస్థల్లో నియమించడం అత్యంత అరుదని, సింగరేణి కాలరీస్ పర్యావరణహిత చర్యల్లో భాగంగా పిల్లల్లో పర్యావరణ స్పృహను కల్పించడం తద్వారా వారి తల్లిదండ్రుల ఆలోచన దృక్పథంలో మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. సింగరేణి విద్యాసంస్థలవారు పర్యావరణపై స్ఫూర్తిదాయకంగా వివరించేందుకు పర్యావరణ సంస్థలైన డబ్ల్యు డబ్ల్యు ఎఫ్, బర్డ్ వాచర్స్, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖల నుండి సమాచారాన్ని మరియు బోధనాంశాలను సేకరించి సిలబస్ను రూపొందిస్తున్నారని తెలిపారు. ప్రతివారం ఏదో ఒక పర్యావరణ హిత కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిలో క్విజ్, వ్యాసరచన కార్యక్రమాలు, విద్యార్థులకు పర్యావరణ పర్యటనలు, పర్యావరణ సంబంధించిన ముఖ్య దినాలను విద్యాసంస్థల్లో ఉత్సవాలుగా నిర్వహించడం, విద్యాసంస్థలు ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.సింగరేణి సంస్థ ఇప్పటికే పర్యావరణహితంగా మైనింగ్ నిర్వహిస్తుందని, సింగరేణి వ్యాప్తంగా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటడంతో ఈ ప్రాంతం మొత్తం పచ్చదనంతో కళకళలాడుతోందన్నారు. డైరెక్టర్ ఆదేశాల మేరకు జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు కళాశాలలకు ఆదివారం నాడే సూచనలు జారీ చేశారు.

గద్దర్ మరణం ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటు

- డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

ఖమ్మం, ఆగస్టు 6 (మనం న్యూస్) : ప్రజా గాయకుడు గద్దర్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందడం ప్రజాస్వామ్య వాదులకు తీరని లోటని ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

జన హృదయాల్లో ప్రొఫెసర్ జయశంకర్

- జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్

ఖమ్మం, ఆగస్టు 6(మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడిగా ఉద్యమ భావాజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ జన హృదయాల్లో నిలిచిపోతారని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజ్ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జెడ్పి ఛైర్మన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ప్రొఫెసర్ జయశంకర్ పోరాడారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచన విధానంలోనే తెలంగాణ పథకాలు ఉన్నాయన్నారు. ఆయన ఆశించినట్లుగానే తెలంగాణలో పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, డిప్యూటీ సిఇఓ చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మాజీ ఎంఎల్ఏ పాయం పర్యటన

- వరద మురపు బాధితులకు పరామర్శ

ఆళ్లపల్లి, ఆగస్టు 6 (మనం న్యూస్): మండల పరిధిలోని రాయపాడు గ్రామ పంచాయతీ రామచంద్రయ్య గుంపు, ముత్తాపురం, గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు వరదలకు కొట్టుకుపోయిన ఇండ్లను, పంట పొలాలను, రోడ్లను పరిశీలించి అకాల వర్షాల వల్ల కిన్నెరసాన్ని, జల్లేరు వాగులు ఉధృతంగా ప్రవహించడంతో వరద ప్రవాహానికి ఇళ్లలోని నిత్యవసర సరుకులతో సహా కట్టుబట్టలతో నిరాశ్రయులైన వారికి ఆర్థిక సహాయం అందించారు. ఇటీవలే కాలంలో కిన్నెరసాని వాగులో గల్లంతయిన చాట్ల బుచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం కాగా గ్రామస్తులు వారి పత్తి, మొక్కజొన్న, వరి, పొలాలు నీట మునిగి పోయాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వారు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండలంలోని పలు కార్యక్రమాలలో పాల్గొని కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు గలిగా సమ్మక్క,ఊకె ఈశ్వరి, ఉప సర్పంచ్ గలిగా బుచ్చిరాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామనర్సయ్య, వాసం శ్రీకాంత్, పాయం సత్యనారాయణ,గోగ్గల భాస్కర్, పాయం సూరయ్య, ఊకె ఎర్రయ్య, కొమరం కనకయ్య, గోగ్గల శ్రీను, కోనేటి విరభద్రాచారి, గలిగా లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతికి ఎంపీ నామ సంతాపం

ఖమ్మం, ఆగస్టు 06(మనం బ్యూరో) : ప్రజా ఉద్యమ కళాకారుడు, సుదీర్ఘకాలం పాటతో జీవించిన గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో తన పాటల ద్వారా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన గద్దర్ విద్యార్థి దశ నుంచి చనిపోయేంత వరకు పాటతోనే ఉన్నారని అన్నారు. తన పాటల ద్వారా తెలంగాణా ఉద్యమంలో ఎంతో ప్రభావాన్ని కలిగించిన గద్దర్ ను కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఆయన మృతి కళా రంగానికి తీరని లోటని ఎంపీ నామ నివాలర్పించారు.

రైల్వే స్టేషన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ఖమ్మం, ఆగష్టు 6 (మనం బ్యూరో) : అమృత భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 508 రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు 25 వేల కోట్లు రూపాయల నిధులను మంజూరు చేసిన గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ ఖమ్మం రైల్వే స్టేషన్ కు 25 కోట్ల నలభై లక్షలు, మధిర రైల్వే స్టేషన్‌కు 25 కోట్ల 40 లక్షల రూపాయలను మంజూరు చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, నాయకులు దేవకి వాస్తదేవరావు, ఉప్పల శారద, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలను పర్యవేక్షించాలి

- అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్

ఖమ్మం, ఆగస్టు 6(మనం బ్యూరో) ః సంక్షేమ వసతి గృహాలను అధికారులు తరచూ పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ వైరా లోని ఎస్సి సంక్షేమ బాలుర హాస్టల్, తల్లాడలోని బిసి సంక్షేమ బాలుర హాస్టల్, కొనిజర్లలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా విద్యాలయాల ఆకస్మిక తనిఖీలుచేశారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, భోజనం, పారిశుద్ధ్యం, పచ్చదనాన్ని పరిశీలించి పలుసూచనలు చేశారు. స్టడీ అవర్స్ పెంచాలని, ప్రతి విద్యా ర్థిపై దృష్టి పెట్టాలని, చదువులో వెనుకబడ్డ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. హాస్టళ్లలో కిచెన్, డార్మిటరీ, స్టోర్ రూమ్, టాయిలెట్ల వద్దగల వసతులను పరిశీలించారు. స్టోర్ రూంలో నిల్వ ఉన్న బియ్యం, పప్పు దినుసులు, వంట నూనె ఇత్యాది సరుకుల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు అందు తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌష్టికాహారం అందుతుందా లేదా, డై నింగ్, బెడ్స్ వంటి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు ఉన్న సంబంధిత వార్డెన్‌లపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులను పలకరించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా, అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా, విద్యాబోదన గురించి అడిగి తెలుసు కున్నారు. చక్కగా చదువు కోవాలని హితవు పలికారు. విద్యను ఆయుధంగా మలచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినుల్లో స్ఫూర్తి నింపారు. విద్యార్థి దశలో కష్టపడితే జీవితాంతం సుఖపడ వచ్చని, కుటుంబ తలరాతను మార్చే శక్తి విద్యకే ఉందని ఆయన అన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, సమయం వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

బూటు పాలిష్ చేసి పంచాయతీ కార్మికుల నిరసన

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 06(మనం న్యూస్) : ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ అశ్వారావుపేట మండలంలోని పంచాయతీ కార్మికులు ఆదివారం బూటు పాలిష్ చేసి నిరసన తెలిపారు. 32వ రోజుకు చేరుకున్న సమ్మెనుద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏ మాత్రం కార్మికులను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తుందని అన్నారు. గ్రామపంచా యతీ కార్మికులందరూ తమ హక్కలను సాధించుకునేందుకు పోరాటాల ద్వారా సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (జేఏసీ) మండల అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి వెంకటప్పయ్య, కేసుపాక నరసింహారావు గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ గౌరవ అధ్యక్షులు, మూల అప్పన్న, మట్లకుంట కామేశ్వరరావు మండల ట్రెజరర్ వేల్పుల ముత్తా రావు, మండల కమిటీ సభ్యులు మురళి, ఆరేపల్లి నాగేంద్రరావు, కట్ట శీను, రాజపుత్ర రంజిత్ సింగ్(నందు), బాణాల వరలక్ష్మి, అల్లాడి ధనమ్మ, బద్దే లక్ష్మి, పద్మ, జ్యోతి, తిరుపతమ్మ అలివేలు రాణి,శ్యామ్, రమాదేవి, స్వప్న, రాధాకృష్ణ , ఇంద్ర,రాణి, అల్లాడి కుమారి నాగమణి, మరియమ్మ,రాము తదితరులు పాల్గొన్నారు

దున్నపోతుకు వినతిపత్రం అందచేసిన పంచాయతీ కార్మికులు

ఇల్లందు, ఆగస్టు 6 (మనం న్యూస్) : ఇల్లందు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వ మొండివైఖరిని నిరసిస్తూ దున్నపోతుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా కొ-కన్వీనర్ జటంగి వెంకన్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచి,పర్మినెంట్ చేయాలని, డిమాండ్లను పరిష్కరించి, సమ్మెను విరమింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల జేఏసీ చైర్మన్ తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాండ్ర కిరణ్, కారంగుల కిరణ్, ఆర్కే, సుమలత, సాయి, మొగిలి, వంశీ గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

మూగబోయిన ఉద్యమగళం..

నేడు మధ్యాహ్నం 12 గంటలకు ఎల్బీ స్టేడియం నుంచి గద్దర్ అంతిమయాత్ర కొనసాగనుంది. మహాబోధి విద్యాలయంలో నేడు గద్దర్ అంత్యక్రియలు జరుగనున్నాయి.

అల్వాల్‌లో గద్దర్ స్థాపించిన స్కూల్ గద్దర్ అంత్యక్రియలు. మహాబోధి విద్యాలయంలో అంత్యక్రియలు నిర్వహించాలని గద్దర్ భార్య విమల సూచించారు.

గద్దర్ మృతి పట్ల వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాలికి గజ్జెకట్టి తెలంగాణ ఉద్యమంలో తన ఆట, పాటలతో తెలంగాణ సమాజాన్ని ఉర్రూతలూగించారని కొనియాడారు. తన పాటలతో కోట్లాది మంది హృదయాలను ఉత్తేజపరిచిన గద్దర్ మరణం తెలంగాణకు తీరని లోటన్నారు.

గద్దర్ మృతి బాధాకరం: ప్రియాంక గాంధీ. గద్దర్ మృతికి ప్రియాంక గాంధీ ట్విటర్ వేదికగా సంతాపం తెలిపారు. ఆయన మృతి చాలా బాధాకరం అని ట్వీట్ చేశారు.

ప్రజా యుద్ధనౌక అందించిన స్ఫూర్తి చరిత్ర మరవదని డైరెక్టర్ ఎన్.శంకర్ అన్నారు. గద్దర్ మృతికి దర్శకుడు ఎన్. శంకర్ సంతాపం తెలిపారు. 'పల్లె పాట మీద ప్రేమ ప్రేమపెంచుకుని, జనం పాటను గుండెకు హత్తుకుని, పోరుపాటను ఎగిరే ఎర్రజెండాకు అద్దిన, ప్రజల గుండె గొంతుక ప్రజా యుద్ధనౌక అందించిన స్ఫూర్తి చరిత్ర మరవదు.. గద్దరన్న ఏ లోకంలో వున్నా.. అన్న పాట అన్ని కాలాల్లో వినిపిస్తూనే ఉంటుంది.. జోహార్ గద్దరన్న' అని యన్.శంకర్ చెప్పారు.

గద్దర్ మృతి పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ సంతాపం తెలిపారు. గద్దర్ మరణం బాధాకరం. ప్రజాయుద్ధనౌకగా ప్రజల హృదయాల్లో గద్దర్ నిలిచారు. తెలంగాణ గొప్ప ప్రజాకవిని కోల్పోయింది. గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. తన జీవితాన్ని గద్దర్ ప్రజలకే అంకితం చేశారు. తన ఆటపాటలతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారు.

గద్దర్ పార్థివదేహం ఉన్న ఎల్బీ స్టేడియం వద్దకు హరగోపాల్ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గద్దర్ జ్ఞాపకాలు మరిచిపోలేం. విప్లవ ఉద్యమానికి గద్దరే స్ఫూర్తి. బలహీనవర్గాల పీడిత ప్రజల కోసం పోరాడిన వ్యక్తి గద్దర్.

గద్దర్ మృతిపై మంత్రి కేటీఆర్ స్పందించారు. గద్దర్ మరణం చాలా బాధాకరం. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. గద్దర్ తన గళంతో కోట్లాది మందిని ఉత్తేజపరిచారు. గద్దర్ మరణం తీరని లోటు. గద్దర్ లేని లోటు తీర్చలేనిది, పూడ్చలేనిది. తెలంగాణ ఉద్యమంలో మాకు ఎంతో స్ఫూర్తి ఇచ్చారు. ప్రజల్లో జానపదం ఉన్నంత కాలం గద్దర్ పేరు నిలిచిపోతుంది.

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ.. మెతుకు సీమ ముద్దు బిడ్డ నేలకొరిగారు. నమ్మిన సిద్ధాంతం కోసం నాలుగు దశాబ్దాలు పోరాడారు. మా ఉమ్మడి మెదక్ జిల్లాకు తీరని లోటు. గద్దర్ పాటలు తెలంగాణ ప్రజలను చైతన్యం చేశాయి.

గద్దర్ మృతికి తెలంగాణ అసెంబ్లీ సంతాపం ప్రకటించింది.

ఎల్బీ స్టేడియానికి గద్దర్ పార్థివదేహం తరలింపు. ప్రజల సందర్శనార్థం గద్దర్ పార్థివదేహాన్ని అక్కడికి తరలించారు. గేట్ నెంబర్-6 వద్ద పార్థివదేహాన్ని ఉంచారు. గద్దర్ పార్థివదేహం వెంట విమలక్క, సీతక్క, రేవంత్ రెడ్డి, వీహెచ్ ఉన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. గద్దరన్న మృతి వార్త జీర్ణించుకోలేకపోతున్నాను. ఉద్యమ నాయుకులు ఎక్కడి నుంచి వచ్చినా వారు ఏ పార్టీలో ఉన్నా ఆ భావం ఉంటుంది. ప్రజా సమస్యల పోరాడిన వ్యక్తి ఇలా కన్ను మూయడం చాలా బాధాకరం. గద్దరన్న భార్య కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. ఆమెకు ఇప్పుడు మనమందరం బాసటగా ఉండాలి.

కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సంతాపం తెలిపారు. గద్దర్ మృతి చాలా బాధాకరం. ప్రజా గొంతుక మూగబోయింది.

గద్దర్ మృతిపై నటుడు నందమూరి బాలకృష్ణ స్పందించారు. తన ఆటపాటలతో ప్రజా ఉద్యమాలు నడిపించిన విప్లవకారుడు, ప్రజా ఉద్యమ నాయకుడు గద్దర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాను. గద్దర్ ఓ విప్లవశక్తి. ప్రజా ఉద్యమ పాటలంటే తెలుగు రాష్ట్రాల్లోనూ దేశవ్యాప్తంగా మన గద్దర్ గుర్తుకు వస్తారు. ప్రజా ఉద్యమాల్లో గద్దర్ లేని లోటును ఎవ్వరు తీర్చలేరు. గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా యొక్క ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

గద్దర్ మృతిపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. వారి గళం అజరామరం. ఏ పాట పాడినా, దానికో ప్రజా ప్రయోజనం ఉండేలా గొంతు ఎత్తి పోరాడిన ప్రజా గాయకుడు, 'ప్రజా యుద్ధ నౌక' గద్దరన్న కి లాల్ సలాం. సరళంగా ఉంటూనే అత్యంత ప్రభావవంతమైన తన మాటల పాటలతో దశాబ్దాల పాటు ప్రజల్లో స్ఫూర్తిని రగిల్చిన గద్దరన్న ఇక లేరు అనే వార్త తీవ్ర విషాదాన్ని కలుగజేసింది. ప్రజా సాహిత్యంలో, ప్రజా ఉద్యమాలలో ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చనిది. పాటల్లోనూ, పోరాటంలోనూ ఆ గొంతు ఎప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. ఆయన కుటుంబ సభ్యులకు, లక్షలాది ఆయన అభిమానులకు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సంతాపం.

గద్దర్ మృతిపై గవర్నర్ తమిళిసై సంతాపం వ్యక్తం చేశారు. భారతీయ కవి, విప్లవ వీరుడు, ఉద్యమకారుడు గద్దర్ గుమ్మడి విట్టల్ రావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతితో తెలంగాణ రాష్ట్రం తన అద్భుతమైన కవితా శైలితో, నాయకత్వ పటిమతో చెరగని ముద్ర వేసిన ఒక ప్రముఖ కవిని, ఉద్యమకారుడిని కోల్పోయిందని గవర్నర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ సమయంలో, ప్రజాయుద్ధనాయకుడిగా రాజకీయాలలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయం. మృతుల కుటుంబ సభ్యులకు, అనుచరులకు గవర్నర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మహారాష్ట్ర మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపైన మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గద్దర్. కోట్లాది మందిని ఆకర్షించిన కంఠం మూగబోవడం మనస్తాపాన్ని కలిగించింది. సిద్ధాంత పరమైన వైరుధ్యం ఉన్నప్పటికి ప్రజా సమస్యల కోసం వారు ఎంతో మంది నాయకులను కలవడం జరిగింది. గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారు మనోధైర్యంతో ముందుకు పోవాలని కోరుకుంటున్నాను.

తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా యుద్ధ నౌకగా అభిమానుల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పాటుచేసుకున్న విప్లవ గాయకుడు గద్దర్ కన్నుమూశారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. వివిధ అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన గద్దర్.. తెలంగాణ ఉద్యమంలోనూ తన పాటతో, తన మాటతో.. సరికొత్త ఊపును తీసుకొచ్చారు. విశ్వవిద్యాలయాల వేదికగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన పడిన సమయంలో.. 'పొడుస్తున్న పొద్దమీద నడుస్తున్న కాలమా!' అన్న గద్దర్ పాట ఓ సంచలనం.

తెలంగాణ ఉద్యమ సమయంలో వారితో చాలా సందర్భాల్లో వేదిక పంచుకునే అవకాశం లభించింది. రాష్ట్ర సాధనకు సంబంధించిన ఎన్నో అంశాలను పరస్పరం పంచుకునే అవకాశం కూడా దొరికింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2012లో నేను చేపట్టిన 'తెలంగాణ పోరుయాత్ర' సందర్భంగా వివిధ ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాల్లో గద్దర్ నాతో కలిసి నడిచారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

గద్దర్ మృతిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. ట్విట్టర్ వేదికగా.. తెలంగాణ ఉద్యమనేత గద్దర్ మరణ వార్త విని చాలా బాధపడ్డాను. తెలంగాణ ప్రజలపై ఆయనకున్న ప్రేమే అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసేలా చేసింది. ఆయన వారసత్వం మనందరికీ స్ఫూర్తిదాయకంగా కొనసాగాలి అని కామెంట్స్ చేశారు.

అమీర్‌పేట్ ఆసుపత్రి నుంచి అల్వాల్లోని భూదేవీనగర్కు గద్దర్ పార్థివదేహాన్ని తరలిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ఆయన అభిమానులు, కళాకారులు అపోలో ఆసుపత్రి వద్ద గుమ్మిగూడారు.

అపోలో ఆసుపత్రికి చేరుకున్న టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న.

గద్దర్ మృతిపై కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంతాపం తెలిపారు. ఉద్యమ గళం మూగబోయింది. ప్రజా యుద్ధ నౌక కన్నుమూశారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర కీలకం. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్తో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. నా పోరాటానికి ఆయనే స్ఫూర్తి. ప్రజా సమస్యలపై గద్దర్ పోరాటం అజరామరం. తనదైన పాటలతో ఎంతో మందిని ఉత్తేజపరిచారు. అనేక పాటలతో ఆనాడు ఉద్యమానికి ఊపు తెచ్చారు. ఆయనకు నివాళులు.

గద్దర్ మృతి నేపథ్యంలో అపోలో ఆసుపత్రి వద్ద అరుణోదయ ఉద్యమకారణి విమలక్క కంటతడిపెట్టారు. అనంతరం విమలక్క మీడియాతో మాట్లాడుతూ.. కామ్రేడ్ గద్దరన్నకు రెండు రాష్ట్రాల అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నుండి వినమ్రంగా విప్లవ జోహార్లు. తాను బ్రతికనంత కాలం గద్దరన్న ప్రజల పాటగా నిలబడ్డాడు. గద్దరన్న ఒక లెజెండ్. ప్రజల పాట గద్దరన్న. ప్రజల ఆట, మాట గద్దరన్న. అమరుల కుటుంబాలకు గద్దరన్న అండగా నిలబడ్డారు. గద్దరన్నను ఇలా బెడ్ మీద చూస్తానని అనుకోలేదు. ఆయన కుటుంబాకు ప్రగాఢ సానుభూతి. జోహార్ గద్దరన్న అని అన్నారు.

గద్దర్ మృతి నేపథ్యంలో విమలక్క, వీహెచ్ అపోలో ఆసుపత్రికి చేరుకున్నారు. అలాగే, పలువురు రచయితలు, కళాకారులు కూడా అపోలోకు తరలివెళ్లారు. గద్దర్ లేరన్న వార్త తమను షాక్కు గురిచేసిందని రచయితలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ప్రజా గాయకుడు గద్దర్ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం గద్దర్ కన్నుమూశారు. అయితే, గద్దర్ ఇటీవలే అపోలో ఆసుపత్రిలో గుండె చికిత్స చేయించుకున్నారు. ఈ క్రమంలోనే గద్దర్ తుదిశ్వాస విడిచారు. ఇక, గద్దర్ మృతిపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.



గద్దర్ మృతిపై నటుడు ఆర్.నారాయణ మూర్తి స్పందించారు.
'ఒక అన్నమయ్య పుట్టారు.. దివంగతులయ్యారు
ఒక రామదాసు పుట్టారు.. దివంగతులయ్యారు
ఒక పాల్ రబ్సన్ పుట్టారు.. దివంగతులయ్యారు
ఒక గద్దర్ పుట్టారు.. దివంగతులయ్యారు
ప్రజా వాగ్గేయకారులలో మరో శకం ముగిసింది' అని అన్నారు.

గద్దర్‌కు తెలుగు జాతి సెల్యూట్ చేస్తోంది: సీఎం జగన్

ఈ నేపథ్యంలో గద్దర్ మృతిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్..'బడుగు, బలహీనవర్గా విప్లవ స్ఫూర్తి గద్దర్. ఆయన పాట ఎప్పుడూ సామాజిక సంస్కరణ పాటే. గద్దర్ నిరంతరం సామాజిక న్యాయం కోసమే బ్రతికారు. గద్దర్ మరణం ఊహించలేనిది. సామాజిక న్యాయ ప్రవక్తల భావాలు, మాటలు, వారి జీవితాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూ జీవించే ఉంటాయి. గద్దర్కు తెలుగు జాతి సెల్యూట్ చేస్తోంది. గద్దర్ కుటుంబ సభ్యులకు మనమంతా బాసటగా ఉందాం' అని అన్నారు.

అక్షరానికి అందె కట్టి.. బడుగు వర్గాల ఘోషను ప్రపంచానికి వినిపించి..

నా పేరు విఠల్.. గద్దర్ నా పాట పేరు.. ఉద్యమ నేత చివరి లేఖ ఇదే..

గత నెల 31వ తేదీన ప్రజలకు గద్దర్ బహిరంగ లేఖ

తిరిగి ప్రజా పోరాటంలోకి వస్తానన్న ప్రజా గాయకుడు

గుండె చికిత్స విజయవంతమైన అనంతరం లేఖ

వారం వ్యవధిలోనే తుదిశ్వాస

ప్రజా పాట ఆగిపోయింది.. ప్రజా 'యుద్ధనౌక' అలసిపోయింది. ఇక సెలవు అంటూ దిగికేగింది. తెలంగాణ రాష్ట్రం సాధనలో కీలక పాత్ర పోషించిన గద్దర్ ఇక లేరు. ఆదివారం ఆయన తుదిశ్వాస విడిచారు. అపోలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. గుండె సంబంధిత అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చేరిన గద్దర్.. గత నెల 31 తేదీన ప్రజలకు ఒక లేఖ రాశారు. తాను త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలోకి వస్తానంటూ ఆ లేఖలో పేర్కొన్నారు. కానీ తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. ఇప్పుడు అదే ప్రజల్ని తీవ్రంగా బాధిస్తోంది. తిరిగి వస్తావని మాట ఇచ్చావు కదా.. గద్దర్ అన్నా.. మరి ఇదేంటి అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.

ఇటీవల గద్దర్ రాసిన లేఖ ఇదే..

గుమ్మడి విఠల్ నాపేరు. గద్దర్ నాపాట పేరు. నా బతుకు సుదీర్ఘ పోరాటం. నా వయస్సు 76 సంవత్సరాలు. నా వెన్నుపూసలో ఇరుక్కున్న తూటా వయస్సు 25 సంవత్సరాలు. ఇటీవల నేను పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మద్దతుగా 'మా భూములు మాకే' నినాదంతో పాదయాత్రలో పాల్గొన్నాను.

నా పేరు జనం గుండెల చప్పుడు. నా గుండె చప్పుడు ఆగిపోలేదు. కానీ ఎందుకో గుండెకు గాయం అయ్యింది. ఈ గాయానికి చికిత్సకై అమీర్ పేట/ బేగంపేట లోని శ్యామకరణ్ రోడులో అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లో ఇటీవల చేరాను. జూలై ఇరువై నుండి నేటి వరకు అన్నిరకాల పరీక్షలు, చికిత్సలు తీసుకుంటూ కుదుట పడుతున్నాను.

గుండె చికిత్స నిపుణులు డాక్టర్ దాసరి ప్రసాదరావు, డాక్టర్ డి.శేషగిరిరావు, డాక్టర్ వికాస్, డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఎన్.నర్సప్ప (అనిస్తీషియా), డాక్టర్ ప్రఫుల్ చంద్ర నిరంతర పర్యవేక్షణలో వైద్యం అందుతున్నది. గతంలో నాకు డాక్టర్ జి.సూర్య ప్రకాశ్ గారు, బి.సోమరాజు గారు వైద్యం చేశారు.

పూర్తి ఆరోగ్యంతో కోలుకొని తిరిగి మీ మధ్యకు వచ్చి సాంస్కృతిక ఉద్యమం తిరిగి ప్రారంభించి, ప్రజల రుణం తీర్చుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నాను.

నా యోగ క్షేమాలు విచారించడానికి అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ అమీర్ పేట్, హైదరాబాద్‌కు చెందిన కింది నెంబర్ : 8978480860 (ఫ్రంట్ ఆఫీస్)కు సందేశం పంపవల్సిందిగా విజ్ఞప్తి.

ఇట్లు
ప్రజా గాయకుడు
మీ గద్దర్

గద్దర్ మృతికి ప్రధాన కారణం.. వైద్యులు వెల్లడి!

తెలంగాణ ప్రజల గొంతుక మూగబోయింది. ఇన్ని రోజులు తన పాటలతో ఊర్రూతలూగించిన ప్రజా గాయకుడు గద్దర్ ఇకలేరు. అనారోగ్యం కారణాలతో ఆస్పత్రిలో చేరిన ఆదివారం (ఆగస్టు 6) అమీర్‌పేట్‌లోని అపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో కన్నుమూశారు. అయితే రెండు రోజుల క్రితమే అపోలో ఆసుపత్రిలో గుండె చికిత్స చేయించుకున్నారు. ఈ క్రమంలో గుండె ఆపరేషన్ సక్సెస్ అయినట్టు కూడా వైద్యులు ప్రకటించారు. కానీ అంతలోనే ఆయన మృతిచెందడం విషాదకరంగా మారింది. ఆయన మరణించడానికి గల కారణాలపై వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. గద్దర్ మృతికి గల ప్రధాన కారణాలను వెల్లడించారు. ప్రధానంగా ఊపిరితిత్తులు, మూత్ర సమస్యలతోనే గద్దర్ కన్నుమూసినట్లు వైద్యులు తెలిపారు. జూలై 20న తీవ్రమైన గుండెజబ్బుతో ఆస్పత్రిలో చేరిన ఆయనకు.. ఆగస్టు 3వ తేదీన బైపాస్ సర్జరీ చేశారు. అయినప్పటికీ ఆయనకు గతంలో ఉన్న ఊపిరితిత్తుల సమస్య తలెత్తడంతో కోలుకోలేక మృతి చెందారని బులెటిన్లో వైద్యులు ప్రకటించారు.

జుట్టు కత్తిరించి.. స్టేజీ ఎక్కకూడదని నిషేధించి.. అంటరానితనంతో అవమానాలు

పదం ఆయన కోసం కదం తొక్కుతుంది. కళామతల్లి ఆయన పేరు చెప్తే పులకరించిపోతుంది. తెలంగాణ ఉద్యమంలో మూడక్షరాల పేరు మూడు కోట్ల మందిలో చైతన్యం తీసుకొచ్చింది. ఆయనే ప్రజాకవి గద్దర్. అందరికీ అర్థమయ్యేలా, ముచ్చట చెప్తున్నట్లుగా, రోమాలు నిక్కబొడిచేలా, పిడికిలి బిగించి పోరాటం చేసేలా పాడటం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. సినిమాల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎన్నో పాటలు పాడారు. ఆయన పాటలు, కళారూపాలు దేశంలోని దాదాపు అన్ని ఆదివాసీ భాషలు సహా 15 నుంచి 20 దాకా భారతీయ భాషల్లోకి అనువాదమైన చరిత్ర కూడా గద్దర్దే! కోట్ల మంది మనసులు గెలుచుకున్న ఆయన గొంతు శాశ్వతంగా మూగబోయింది. గద్దర్ అసలు పేరు విఠల్ రావు. ఆయన ప్రస్థానం అంత ఈజీగా సాగలేదు. జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కాలేజీలో వెంట్రుకలు కత్తిరించి అవహేళన

తను ఎదుర్కొన్న వివక్ష గురించి గద్దరే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో పెదవి విప్పారు. 'నా పేరు గుమ్మడి విఠల్ రావు.. చిన్నప్పటినుంచి క్లాస్లో ఫస్ట్. ఓసారి తరగతిలో టీచర్ ఉండి.. నీదే కులమని అడిగాడు. మేము అంటరానివాళ్లం అని చెప్పాను. మరి నీకెందుకు రావు? అని పేరు చివరన దాన్ని తీసేశారు. ఇప్పుడు నా పేరు రికార్డుల్లో గుమ్మడి విఠల్ అని మాత్రమే ఉంది. చదువులో నేను ముందుండేవాడిని. ఉస్మానియా కాలేజీలో చేరినప్పుడు నా వెంట్రుకలు కత్తిరించేవారు. మొజంజాహీ మార్కెట్లోని హాస్టల్ నుంచి ఉస్మానియా కాలేజీకి నడుచుకుంటూ వెళ్లేవాడిని. ఓ పూట తిండి కోసం, కాలేజీ ఫీజు కోసం హోటల్లో పనిచేశాను' అని పేర్కొన్నారు.

గోచీ కట్టి, గొంగడి భుజాన వేసుకుని

ఊళ్లో మొదటి బెంచీ కుర్రాడైన గద్దర్ ఇక్కడ మాత్రం చివరి బెంచీలో కూర్చున్నారు. ఈ వివక్షే అతడిని ప్రశాంతంగా ఉండనివ్వలేదు. సమాజాన్ని మార్చాలనుకున్నారు. పాటను తన ఆయుధంగా మలుచుకున్నారు. గోచీ కట్టి, గొంగడి భుజాన వేసుకుని ఎర్రజెండా చేతపట్టుకుని గద్దర్ పాట పాడుతూ నృత్యం చేస్తుంటే చూసేవాళ్లకు సాక్షాత్తూ శివుడు తాండవం చేస్తున్నట్లుగా అనిపించేది. అయితే దేవుడి గుడిలో జరిగిన ఓ కార్యక్రమంలో పెద్దలు.. దళితుడైన విఠల్ రావును వేదిక మీది నుంచి కాకుండా కింద ప్రదర్శన ఇవ్వాలనే షరతు పెట్టారు.

బ్యాంకు ఉద్యోగం చేసిన తొలినాళ్లలో విమలను పెళ్లి చేసుకున్నాక ఆయన కులం తెలిసి ఎవరూ అద్దెకిచ్చేవారు కాదు. దీంతో వేరే కులం పేరు చెబుతూ అద్దె ఇళ్లలో కాపురం చేసేవారు. ఈ అసమానతల ప్రపంచంలో ఉనికిని చాటుకునే క్రమంలో గద్దర్కు అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయి. బుర్ర కథ కళాకారునిగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమం (1969)లో పాల్గొని అరెస్టు కావడం, గుడిసెవాసుల పోరాటంలో పాల్గొనడం, అంబేద్కర్ విగ్రహ స్థాపన ఉద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తినటం... ఈ అనుభవాలతో ఆయనకు రాజ్య హింస గురించి తెలిసి వచ్చింది. తాను ఎంచుకున్న మార్గం కష్టాలతో కన్నీటిమయంగా ఉంటుందని తెలిసినా ప్రజల కోసం ఆయన నిలబడ్డారు. నిర్భయంగా, నిక్కచ్చిగా ముందుకు వెళుతూ పాటతో ప్రజల్లో చైతన్యం తెచ్చారు.

తెలంగాణలో మళ్లీ గెలుపు మనదే

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తున్నాం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రంలో చోటు లేదు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 06, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రం లో మళ్లీ గెలుపు తమదేనని, హ్యాట్రిక్ సిఎం కేసిఆర్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో పెబ్బేరు 4వ. వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్‌తోపాటు 50 మందికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ ఛైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, వైస్ ఛైర్మన్ కర్రె స్వామి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపి బాబు, అక్కల జ్యోతి, సుమతి, మాజీ ఎంపిటిసి శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచు రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ నేతలు కట్ట శ్రీనివాస్ రెడ్డి, సాయి నాథ్, శోభారాణి, మమత, పల్లవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తున్నామని, తెలంగాణ అమలు చేస్తున్న పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. అందుకే దేశమంతా తెలంగాణ అభివృద్ధి మీద దృష్టి పడిందన్నారు. తెలంగాణ పథకాలు తమ రాష్ట్రాల్లో అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్రంలో చోటు లేదన్నారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు.

వనపర్తి పండితులకు స్వర్ణకంకణ సత్కారం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 06, (మనం న్యూస్) : వనపర్తికి చెందిన జ్యోతిష్య పండితులు, పంచాంగం కర్తలైన ఓరుగంటి మనోహర్ శర్మ సిద్ధాంతికి జ్యోతిష్య వైభవ రత్న, ఆయన తనయుడు నాగరాజు శర్మ సిద్ధాంతికి సిద్ధాంత వైభవ సామ్రాట్ బిరుదులతో ఆదివారం సత్కరించారు. సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో నేడు లలిత సేవా సమాఖ్య, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠంల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణ అవార్లు సంబరాల్లో ఓరుగంటి మనోహర్ శర్మ సిద్ధాంతి, ఓరుగంటి నాగరాజు శర్మ సిద్ధాంతిలకు స్వర్ణ కంకణం బహూకరించి కిరీట ధారణ, జ్ఞాపిక, ప్రశంసా పత్రాం అందజేశారు. వనపర్తి పండితులకు ఘన సత్కారం కంకణ ధారణ బిరుదులతో సత్కరించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 06 (మనం న్యూస్) : బిఆర్ఎస్ పార్టీ అవినీతి, అక్రమాలు, నిరంకుశత్వ పాలనలో ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేకే బిఆర్ఎస్ నుండి వనపర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు దాదాపు 400 మంది తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసిసి క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి చిన్నారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి భారీ ఎత్తున ఆదరణ లభిస్తుందని, గ్రామ గ్రామాణ బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తూడి మేఘారెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని గోపాల్‌పేట, పెద్దమందడి, ఖిల్లాఘణపురం, పెబ్బేరు మండలాల నుండి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి అంకిత భావంతో పని చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు మల్లు రవి, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, పెద్దమందడి మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

డిసిఎం, ఆర్టీసీ బస్సు ఢీ

- డిసిఎం డ్రైవర్ మృతి
- బస్సులోని ఐదుగురి ప్రయాణికులకు గాయాలు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 06 (మనం న్యూస్) : కొల్లాపూర్ నుండి వనపర్తి వస్తున్న ఆర్టీసీ బస్సును వనపర్తి నుండి ఎదురుగా వస్తున్న డిసిఎం ఢీకొనడంతో డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందాడు. బస్సులో ఉన్న 5 మంది ప్రయాణీకులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ సంఘటన జిల్లాలోని పాన్‌గల్ మండల పరిధిలోని మలుపు వద్ద మధ్యాహ్నం ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చం పేట తాలూకా పదర గ్రామానికి చెందిన డిసిఎం డ్రైవర్ మహేష్(25) హైదరాబాద్ నుండి ఫర్టిలైజర్ ఎరువుల డిసిఎంలో వనపర్తి మీదగా తెల్లరాళ్లపల్లికి తీసుకెళ్తుండా కొల్లాపూర్ నుండి వనపర్తి వస్తున్న ఆర్టీసీ బస్సును పాన్‌గల్ మండలం వెంగలాయిపల్లి-కేతేపల్లి గ్రామాల మధ్య ఉన్న మలుపు వద్ద డిసిఎం ఢీకొట్టడంతో ఆర్టీసీ బస్సు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో డిసిఎం డ్రైవర్ మహేష్ మృతి చెందాడు. బస్సులో ఉన్న 27 మంది ప్రయాణీకుల్లో 5 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమ్తిత్తం వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

అధికార లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 06 (మనం న్యూస్) : అనారోగ్యంతో ఆర్మీ కానిస్టేబుట్ అమరచింత బుచ్చన్న మృతి చెందారు. పట్టణం లోని జంగిడిపురంలో నివాసం ఉంటున్న బుచ్చన్న 32ఏళ్లుగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్‌గా హకీంపేటలో విధులు నిర్వహిస్తున్నాడు. అనారోగ్య కారణంతో శనివారం రాత్రి 11:30లకు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బెటాలియన్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్ విజయ వర్మ, డిఎస్పీ ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ డి. రవి, ఎస్.ఐ నిమోస్, 15 మంది కానిస్టేబుల్స్ బిఎన్ఆర్ఏఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ లాంఛనాలతో పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో శ్రద్ధాంజలి ఘటించి మూడు రౌండ్లు గాల్లో కాల్పులు జరిపి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ వాదులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ.జయశంకర్

- ఘనంగా 90వ. జయంతి వేడుకలు
- జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 06 (మనం న్యూస్) : తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి కొనియాడారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 90 వ. జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సిఎం కేసిఆర్‌కి సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పుస్తకాలు రాశారన్నారు. తెలంగాణలోనే గాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో సకల జనులను భాగస్వామ్యం చేయడానికి 'తెలంగాణ భావజాల వ్యాప్తి-ప్రజా ఆందోళనలు-రాజకీయ ప్రక్రియ'లకు ప్రొఫెసర్ జయశంకర్ ప్రాదాన్యత ఇచ్చారని అన్నారు. రాజకీయ సమీకరణాల విషయంలో సలహాలు ఇస్తూనే మరోవైపు మేధావులు, కవులు, రచయితలు, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి సడలకుండా కృషి చేశారని కొనియాడారు. తన జీవితమంతా ప్రగతి శీల ఉద్యమాలు, ఆదర్శవంతమైన సమాజం కోసం అంకితం చేశారని తెలిపారు. అలాగే సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ. జయంతిని ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతిరావు జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప విద్యావేత్త, వరంగల్ యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్‌గా పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో ముల్కీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మలి దశ ఉద్యమం వరకు తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా ఉంచేందుకు కృషి చేశారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తేనే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళ్లు అని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది, ఎస్పీసిఐ మధు సూదన్, జిల్లా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, అప్పలనాయుడు, డిసిఆర్‌బి, ఎస్పీ సిబ్బంది, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ కేసిఆర్ సహకారంతో నెరవేరిందని, తెలంగాణ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గట్టు యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్‌తోపాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

'బహుజన బావుటా' పూలే దీర్ఘకావ్యం ఆవిష్కరణ

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 06 (మనం న్యూస్) : 'బహుజన బావుటా', మహాత్మా జ్యోతిరావు పూలే దీర్ఘకావ్యంను, 'నేను సావిత్రి బాయి పూలేను మాట్లాడుతున్నాను' దీర్ఘకవితలను మున్సిపాల్టీ పరిధిలోని వెండబెట్ల గ్రామంలో కుమ్మరి వామి దగ్గర బహుజన శ్రామికుడు కుమ్మరి లోకేష్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమ్మరి లోకేష్ మాట్లాడుతూ.. బహుజనుల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ప్రాచీన కాలం నుండి చేస్తున్న వృత్తులు నేటి సామ్రాజ్యవాద కాలంలో అంతరించిపోయి కొత్త పోకడలకు దారిస్తున్నాయని, బహుజనుల విద్య కోసం బడులు స్థాపించి, సామాజిక దురాచారాలపై ఎన్నో పోరాటాలు చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అన్నారు. జ్యోతిరావు పూలే జీవిత పోరాటంపై వచ్చిన కవిత్వం వృత్తి దారునైన నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన, వనపట్ల సుబ్బయ్య రచించిన 'బహుజన బావుటా' మహాత్మా జ్యోతిరావు పూలే దీర్ఘకావ్యం, డాక్టర్ దామెర రాములు రచించిన 'నేను సావిత్రి బాయి పూలేను మాట్లాతున్నాను' దీర్ఘకవితలను ఆవిష్కరించారు. అలాగే మంతటి గ్రామ శివారులో గొర్ల మంద దగ్గర గొర్ల కాపరి పర్వతాలు, నాగేంద్రమ్మ చేతుల మీదుగా జూనియర్ కళాశాల ముందు చెప్పులను తయారు చేస్తున్న చర్మకారుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. వేర్వేలు సందర్భాల్లో వేర్వేలు వృత్తి దారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. నెల పొడుపు సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి వహీద్ ఖాన్ మాట్లాడుతూ. అంటరానితనం, కులనిర్మూలనతో పాటు మహిళా వికాసానికి అవిశ్రాంతం పోరాటం చేసిన మన మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే పోరాటాలను గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్యనే మూలమని మహిళా విద్యకు బడుగుల విద్య కోసం తొలి చదువుల జ్యోతిని వెలించిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయిపూలేలు మనకు ఆరాధ్యనీయులన్నారు. భారతీయ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జీవితం మీద, నాగర్ కర్నూల్ ప్రాంతం నుండి కవిత్వం రావడం సంతోషమని, బహుజన దీర్ఘకావ్యాలను ప్రచురించిన తెలంగాణ సాహిత్య అకాడమీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసరం కార్యవకర్గ సభ్యులు కల్వకోల్ మద్దిలేటి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లా కేంద్రాల్లో, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాల్లో బహుజన శ్రామిక కులవృత్తులు వడ్లదాతి, కమ్మరి కొలిమి, కుమ్మరి వవామి, సాలెల మగ్గం, చాకి రేవు, మంగలి షాప్, ఎక్కడికక్కడ పనులు నడుస్తున్న చోట వృత్తి దారుల చేతుల మీదుగా దీర్ఘకావ్యాల్ని ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. సామాజిక చైతన్యానికి ఈ కావ్యం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నెల పొడుపు సాహిత్య వేదిక గౌరవాధ్యక్షులు కందికొండ మోహన్, దళిత సమాఖ్య అధ్యక్షులు ఎదిరేపల్లి కాశన్న, బ్రహ్మచారి, మహమ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పరివాహక ప్రాంతంలో కరకట్ట నిర్మించాలి

- సింగరేణి కాలనీలలో స్వచ్ఛమైన నీరు అందించాలి
- రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్

గోదావరిఖని, ఆగష్టు 6 (మనం న్యూస్): సుందిళ్ల బ్యారేజ్ నుండి గోదావరి పరివాహక ప్రాంతంలో కరకట్ట నిర్మాణం చేయాలని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంగా తెలంగాణ,మహరాష్ట్రలోఅతి భారీ వర్షాలు కురువడం మూలంగా ఎస్సారెస్పీ,కడెం,ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి వరద నీరు గోదావరినదిలో చేరడం వలన రామగుండం కార్పొరేషన్ లోని కొన్ని కాలనీలు ముంపుకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలో కరకట్ట నిర్మాణంతో ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారం జరుగుతుందని, ప్రభుత్వం కరకట్ట నిర్మాణం చేయాలని కోరారు.రామగుండం కార్పొరేషన్ లోని సింగరేణి కాలనీలలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందిస్తున్న తరహాలో సింగరేణి యాజమాన్యం కూడా సింగరేణి కాలనీ వాసులకు మిషన్ భగీరథ తరహా పంప్ హౌజ్ నిర్మాణం చేసి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఎమ్మెల్యే చందర్ కోరారు.

గొప్ప విద్యావేత్త ప్రొఫెసర్ జయశంకర్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 06, (మనం న్యూస్) : ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప విద్యా వేత్త, వరంగల్ యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్‌గా పని చేశారని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయ పర్యవేక్షకులు రాంజీ పేర్కొన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాటం చేసి మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో, ముల్కీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మలి దశ ఉద్యమం వరకూ తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా ఉంచేందుకు కృషి చేశారని కొనియాడారు. మలిదశ ఉద్యమంలో సిఎం కేసిఆర్‌కు సలహాలు, సూచనలు చేస్తూ ఉద్యమాన్ని తీవ్రం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అవే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సూచించారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ కార్యాలయాల సిబ్బంది సురేష్, కవిత, లక్ష్మీ, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర బిఆర్ఎస్ ఇన్‌ఛార్జీ వంశీధర్‌రావును సన్మానించిన శ్రీధర్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 06 (మనం న్యూస్) : మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జీగా నియమితులైన వంశీదర్ రావును పట్టణ టిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సంద్భంగా వంశీదర్ రావు మాట్లాడుతూ భారత దేశంలో భారత రాష్ట్ర సమితి బలపడుతుందని, మహారాష్ట్రలోని అన్నీ నియోజకవర్గాల కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం నాయకులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖను అభివృద్ధి పతంలో తీసుకెళ్తున్న ఘనత నిరంజన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వంశీదర్ రావును సన్మానించిన వారిలో మున్సిపల్ వైస్ ఛైర్మన్, జిల్లా టిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గోపాల్‌పేట మండలం జెడ్పీటిసి భార్గవి కోటీశ్వర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ ఉపాధ్యాక్షులు రవి ప్రకాష్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రూ. 2.5లక్షల ఎల్ఓసి అందించిన మంత్రి

అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన భార్గవి చికిత్స కోసం సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2.5లక్షల విలువైన ఎల్ఓసిని హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి నిరంజన్ రెడ్డి లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు.

పిఆర్సీ కమిటీ కోసం ఉపాధ్యాయుల ధర్నా

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 06 (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సీ కమిటీని నియమించాలని, సిపిఎస్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదివారం ధర్నా నిర్వహించారు. అలాగే మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, స్కావెంజర్స్ నియమించాలని, వాచ్‌మెన్లను నియమించాలని పెండింగ్‌లో ఉన్న ఐదేళ్ల బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ధర్నాకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కృష్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ నరేష్, విష్ణు సాగర్, వరప్రసాద్ గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

అందుకే కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెట్టాం

- హార్దిక్ పాండ్యా

గయానా: వెస్టిండీస్‌తో రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తోందని ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు.తప్పని పరిస్థితుల్లో జట్టులో ఒక మార్పు చేయాల్సి వచ్చిందన్న హార్దిక్ పాండ్యా.. కుల్దీప్ యాదవ్ స్థానంలో రవి బిష్ణోయ్ జట్టులోకి వచ్చాడని తెలిపాడు. ప్రాక్టీస్ సెషన్‌లో కుల్దీప్ యాదవ్ గాయపడటంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని టాస్ సందర్భంగా స్పష్టం చేశాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాం. పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. భారీ లక్ష్యాన్ని నిర్దేశిస్తాం. గత మ్యాచ్‌లో మేం ఘోర తప్పిదాలు ఏం చేయలేదు. గత మ్యాచ్ ఫలితం గురించి మేం చర్చించుకున్నాం. తప్పిదాల నుంచి పాఠం నేర్చుకొని ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం. ఈ లక్ష్యాలను 9, 10 ఓవర్లలో చేధించాల్సినవి. చేతిలో వికెట్లు ఉంటే ధాటిగా ఆడవచ్చు. కానీ గత మ్యాచ్‌లో వరుసగా వికెట్లు కోల్పోవడం మా పతనాన్ని శాసించింది. తప్పని పరిస్థితుల్లో జట్టులో ఓ మార్పు చేయాల్సి వచ్చింది. ప్రాక్టీస్‌లో కుల్దీప్ యాదవ్ గాయపడ్డాడు. అతని చేతికి బంతి బలంగా తాకింది. గాయం తీవ్రత ఎక్కువగా లేకున్నా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా అతనికి విశ్రాంతి ఇచ్చి రవి బిష్ణోయ్‌ను జట్టులోకి తీసుకున్నాం.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని వెస్టిండీస్ కెప్టెన్ రోవమ్న్ పావెల్ తెలిపాడు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందన్న పావెల్.. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ బ్యాటింగ్‌కు మరింత సహకరిస్తుందన్నాడు. సమష్టిగా రాణిస్తే విజయం సాధించవచ్చని తెలిపాడు. ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతున్నామని వెల్లడించాడు. భారత బ్యాటింగ్‌లో ఎలాంటి మార్పులు చేయకపోవడంతో యశస్వి జైస్వాల్కు మరోసారి నిరాశే ఎదురైంది. తొలి టీ20లో ఓడిన టీమిండియా ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. కుల్దీప్ యాదవ్ గాయంపై బీసీసీఐ కూడా ట్వీట్ చేసింది. బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా అతని ఎడమ బొటన వేలికి బంతి బలంగా తాకిందని పేర్కొంది.

తుది జట్లు:

భారత్: ఇషాన్ కిషన్, శుభ్మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), సంజూ శాంసన్, అక్షర్ పటేల్, అర్షీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, ముకేష్ కుమార్, రవి బిష్ణోయ్

వెస్టిండీస్: బ్రాండన్ కింగ్, కైల్ మేయర్స్, జాన్సన్ చార్లెస్, నికోలస్ పూరన్(కీపర్), రోవ్మన్ పావెల్(కెప్టెన్), షిమ్రాన్ హెట్మైర్, రొమారియో షెఫెర్డ్, జాసన్ హోల్డర్, అకీల్ హొస్సేన్, అల్జారీ జోసెఫ్, ఒబెడ్ మెక్కాయ్

ఫ్చ్.. ప్రణయ్ పరాజయం!

సిడ్నీ: ఆస్ట్రేలియా ఓపెన్ 2023 బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్లో భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ తీవ్రంగా నిరాశపరిచాడు. చైనా షట్లర్ వాంగ్ హాంగ్ యాంగ్ చేతిలో పోరాడి ఓడాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రణయ్ 9-21, 23-21, 20-22 తేడాతో వాంగ్ హాంగ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. దీంతో వరుసగా రెండో బీడబ్ల్యూఎఫ్ టైటిల్ను నెగ్గే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. దాదాపు 90 నిమిషాల పాటు జరిగిన ఈ ఫైనల్ పోరులో ప్రణయ్ ఆఖరి క్షణం వరకు పోరాడాడు. తొలి సెట్లో చైనా షట్లర్ ఆధిపత్యం చెలాయించడంతో ప్రణయ్ కనీస పోటీ ఇవ్వలేక 9-21 తేడాతో ఓటమిపాలయ్యాడు. రెండో సెట్లో మాత్రం అసాధారణంగా పుంజుకున్న ప్రణయ్.. చైనా షట్లర్కు తన సత్తా చూపించాడు. హోరాహోరీగా సాగిన ఈ గేమ్లో చివరకు 23-21 తేడాతో ప్రణయ్ విజయం సాధించాడు. దాంతో నిర్ణయాత్మక సెట్ ఆడాల్సి రాగా.. ప్రణయ్ అదే జోరు కొనసాగించాడు. ఓ దశలో 19-17తో ఆధిక్యంలో నిలిచిన ప్రణయ్ విజయం సాధించేలా కనిపించాడు. కానీ వాంగ్ అద్వితీయంగా పుంజుకొని స్కోర్లను 20-20 సమం చేశాడు. ఇక్కడి నుంచి నువ్వా-నేనా అన్నట్లు ఇద్దరూ షట్లర్లు పోటీపడ్డారు. వరుసగా రెండు పాయింట్లను ఖాతాలో వేసుకున్న చైనా షట్లర్ 22-20తో గేమ్తో పాటు టైటిల్ను దక్కించుకున్నాడు. ఈ ఏడాది మేలో కౌలాలంపూర్ జరిగిన మాలేషియా మాస్టర్స్ సూపర్ 500 టోర్నీలో వాంగ్ హాంగ్ యంగ్ను ఓడించే ప్రణయ్ విజేతగా నిలిచాడు. కానీ ఈ సారి ఆ ఫలితాన్ని రిపీట్ చేయలేకపోయాడు. స్టార్ షట్లర్ పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్లు క్వార్టర్ ఫైనల్లోనే ఇంటిదారి పట్టారు. సింధు 12-21, 17- 21 తేడాతో అమెరికన్ షట్లర్ బెయివెన్ చేతిలో ఓడగా.. శ్రీకాంత్ 13-21, 8-21 తేడాతో భారత్కు చెందిన ప్రియాన్షు చేతిలో ఖంగుతిన్నాడు. పీవీ సింధు వైఫల్యం భారత బ్యాడ్మింటన్ వర్గాలు ఆందోళనకు గురి చేస్తోంది.జాగ్ చేతిలో సింధుకు ఇది ఐదో ఓటమి కావడం గమనార్హం. ఒలింపిక్స్కు ఇంకా ఏడాది సమయమే ఉండటం.. సింధు వరుసగా విఫలమవ్వడం ఆందోళన పరుస్తోంది.

గిల్ ఫామ్‌పై ఫ్యాన్స్‌లో టెన్షన్..

రెండో టీ20లో రెచ్చిపోతాడంటున్న మాజీ దిగ్గజం!

వెస్టిండీస్‌తో రెండో టీ20 ఆడేందుకు టీమిండియా రెడీ అవుతోంది. తొలి మ్యాచ్లో భారత్‌కు సరైన ఆరంభం దక్కలేదు. ఫ్యూచర్ స్టార్ అనుకున్న శుభ్మన్ గిల్ కూడా తేలిపోయాడు. ఈ మ్యాచ్‌లో 9 బంతులు ఎదుర్కొన్న అతను కేవలం 3 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ మ్యాచ్లో భారత్ నాలుగు పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ క్రమంలో రెండో టీ20లో గిల్ రాణిస్తాడని మాజీ ఓపెనర్ ఆకాష్ చోప్రా అన్నాడు. గిల్తోపాటు సూర్యకుమార్ కూడా పరుగులు చేస్తాడన్నాడు. 'నా అంచనా ప్రకారం.. ఈ మ్యాచ్లో గిల్, సూర్య కలిసి 50పైగా పరుగులు చేస్తారు. గిల్ ఇప్పటి వరకు ఫైర్ అవ్వలేదు' అని చెప్పాడు. 'గిల్ కనుక నిలకడగా రాణిస్తే.. నెమ్మదిగా తను కూడా సీనియర్ ప్లేయర్ అయిపోతాడు. తను చాలా క్రికెట్ ఆడాడు. కాబట్టి కుర్రాడు అని పిలవడం లేదు. చాలా ట్యాలెంటెడ్ అని చెప్తాం. కానీ గిల్ నిలకడపై ఫోకస్ పెట్టాలి. తను ఆడే స్థానం.. దక్కుతున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రాణించాలి' అని చోప్రా చెప్పాడు. ఇక రెండో టీ20లో స్పిన్నర్లు కనీసం ఐదు వికెట్లు తీసుకుంటారని చోప్రా అభిప్రాయ పడ్డాడు. అలాగే రెండు టీమ్స్ కలిసి పవర్ ప్లేలో మూడు వికెట్లు కోల్పోయే అవకాశం ఉందన్నాడు. తొలి టీ20లో రెండు టీమ్స్ కూడా పవర్ ప్లేలోనే ఓపెనర్ల వికెట్లు కోల్పోయిన సంగతి తెలిసిందే.

చీరకట్టులో తమన్నా మెరుపులు..

హాట్ లుక్‌లోనైనా, చీరకట్టులోనైనా ఎవరినైనా ఇంప్రెస్ చేయాలంటే నా తర్వాతే ఎవరైనా అంటోంది మిల్కీ బ్యూటీ తమన్నా . నువ్ కావాలయ్యా అంటూ స్టైలిష్ హాట్ డ్యాన్స్‌తో కొన్ని రోజులుగా నెట్టింట టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది తమన్నా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే తమన్నా ఒక్క పోస్ట్ పెట్టిందంటే చాలు.. నెటిజన్లకు కంటి మీద కునుకు కష్టమే. హాట్ ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్‌గా నిలిచే ఈ భామ తాజాగా ఎవరూ ఊహించని విధంగా సంప్రదాయ చీరకట్టులో మెరిసింది. తమన్నా కొల్లాంలోని ఓ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీరకట్టులో హాజరైంది. మేలిమి బంగారంలా ధగ ధగ మెరిసిపోతూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడీ ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి. ఈ భామ ప్రస్తుతం తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న జైలర్లో కీ రోల్ చేస్తోంది. ఇప్పటికే వివిధ భాషల్లో విడుదలైన కావాలా సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తూ.. మిలియన్ సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తమన్నా మరోవైపు మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్ పోషిస్తోన్న భోళా శంకర్లో ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. జైలర్ ఆగస్టు 10న విడుదల కానుండగా.. భోళా శంకర్ ఆగస్టు 11న రిలీజ్ కానుంది. తమన్నా ప్రస్తుతం జాన్ అబ్రహాంతో కలిసి నటిస్తోన్న వేద సినిమా షూటింగ్‌తో బిజీగా ఉంది.

సీతారామం బ్యూటీ సౌత్‌లో బిజీ

మరో భారీ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా ఫిక్స్..!

గతేడాది సీతారామంతో దక్షిణాది ప్రేక్షకులకు పరిచయమైన మృణాళ్ ఠాకూర్.. తొలి సినిమాతోనే తిరుగులేని క్రేజ్ తెచ్చుకుంది. హిందీలో మృణాళ్‌కు పెద్దగా చెప్పుకునే రేంజ్‌లో రోల్స్ పడలేవి. కాస్తో కూస్తో పడ్డ రెండు, మూడు సినిమాలు కూడా బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయాలుగా నిలిచాయి. దాంతో హిందీనాట ఆమె క్రేజ్ అంతంత మాత్రమే. అయితే ఏ మూహూర్తాన హను రాఘవపూడి మృణాళ్‌ను చూశాడో కానీ ఆమె దశ మాములుగా తిరగలేదు. తంతే బూరల బుట్టలో పడ్డట్లు ఒక్క సినిమాతో దక్షిణాదిన హాట్ ఫేవరైట్ అయిపోయింది. అప్పటికే తిరుగులేని క్రేజ్ ఉన్న రష్మిక సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నా.. ప్రేక్షకుల దృష్టి మాత్రం మృణాళ్‌పైనే పడింది. సీతామహలక్ష్మీ పాత్రను ఇప్పడప్పుడే మనవాళ్ళు మర్చిపోలేరు. ఈ సినిమా పుణ్యమా అని హాయ్ నాన్న సినిమాలో ఏకంగా నాని పక్కన నటించే చాన్స్ కొట్టేసింది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయిపోయింది. ఇక విజయ్-పరుశురామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్రేజీ లవ్‌స్టోరీలోనూ ఈ భామనే హీరోయిన్‌గా చేస్తుంది. రేపో మాపో ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది. కాగా ఇప్పుడు ఈ తారకు సౌత్ నుంచి మరో క్రేజీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. తమిళ సెన్సేషన్ శివ కార్తికేయన్ హీరోగా మురుగాదాస్ తీయబోయే సినిమాలో మృణాళ్ దాదాపుగా కన్ఫర్మ్ అయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే కథా చర్చలు కూడా ముగిసాయట. ఇక షెడ్యూల్స్ గట్రా ప్లాన్ చేసుకుని అఫీషియల్ ప్రకటన ఇవ్వబోతున్నారట.

దుల్కర్ సల్మాన్ కింగ్ ఆఫ్ కోట ట్రైలర్ లోడింగ్..!



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజీ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ పాన్ ఇండియా స్టార్ నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్టుల్లో ఒకటి కింగ్ ఆఫ్ కోట. అభిలాష్ జోషి డైరెక్షన్లో గ్యాంగ్స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన కింగ్ ఆఫ్ కోట ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌తోపాటు టీజర్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఇప్పుడిక ట్రైలర్ అప్డేట్ వచ్చేసింది. తాజాగా కింగ్ ఆఫ్ కోట ట్రైలర్ లోడింగ్.. బ్లాస్టింగ్‌కు రెడీనా.. ? అంటూ మేకర్స్ విడుదల చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అతి త్వరలోనే ట్రైలర్ రానుందని తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. రాజు రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు అనే సంభాషణలతో షురూ అయింది టీజర్. తమ భూమిని కాపాడే రాజు అతనొక్కడేనని ఆ ప్రజలు నమ్ముతున్నారు.. అంటూ టీజర్లో దుల్కర్ సల్మాన్ క్యారెక్టరైజేషన్ గురించి చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇటీవలే విడుదల చేసిన కింగ్ ఆఫ్ కోట మోషన్ పోస్టర్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. కింగ్ ఆఫ్ కోట చిత్రాన్ని వేఫరెర్ ఫిలిమ్స్-జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి షాన్ రెహ్మాన్, జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. కింగ్ ఆఫ్ కోటలో ప్రసన్న, ఐశ్వర్య లక్ష్మి, నైలా ఉషా, చెంబన్ వినోద్, గోకుల్ సురేశ్, షమ్మీ తిలకన్, శాంతి కృష్ణ, వడా చెన్నై శరన్, అనిఖా సురేంద్రన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో ఓనమ్ 2023 కానుకగా విడుదల కానుంది.

విమర్శలపై మాజీ విశ్వ సుందరి స్పందన

మాజీ విశ్వ సుందరి, బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ సుస్మితా సేన్ సోషల్ మీడియాలో ప్రస్తుతం విపరీతమైన ట్రోలింగ్‌ను ఎదుర్కొంటోంది. 'గోల్ డిగ్గర్' అంటూ ఆమెను కొందరు నెటిజన్లు చాలా దారుణంగా విమర్శిస్తున్నారు. ఈ విమర్శలపై సుస్మితా సేన్ స్పందిస్తూ డబ్బు కోసం నేను ఎంతకైనా దిగజారతాను అంటూ కొందరు నన్ను విమర్శిస్తున్నారు. అయితే, ఇలాంటి విమర్శలను నేను పట్టించుకోను. నా దృష్టిలో అవమానాలను స్వీకరించడం అంటే అది అతి పెద్ద అవమానం. అందుకే నేను అవమానాలను స్వీకరించను. ఇతరుల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడే హక్కు ఎవరికీ లేదు అనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి. మనం సంతోషంగా బతకాలి, ఆ సంతోషం కోసం చేసే పనులు ఏవీ నా దృష్టిలో తప్పు కాదు. ప్రస్తుతం నేను సింగిల్ గానే ఉన్నాను అని సుస్మితా సేన్ చెప్పారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.